




వైభవంగా పుష్పోత్సవం

పశ్చిమ గోదావరి జిల్లా కాళ్లకూరు వేంకటే శ్వరస్వామి ఆలయంలో సోమవారం లక్షతులసి పూజ, అమ్మవార్లకు లక్ష కుంకుమ పూజలు నిర్వహించారు. ధనుర్మాసం ఆస్థాన వేదపండి తుడు అనిపెద్ది ఫణికుమార్‌శర్మ, ఆలయ అర్చకులు, వివిధ దేవాలయాల నుంచి వచ్చిన అర్చకులతో స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 400 కేజీల 16 రకాల సుగంధ పరిమళ పుష్పాలతో స్వామికి పుష్పా ర్చన నిర్వహించారు. ఈవో మోకా అరుణ్ కుమార్, సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.
- కాళ్ళ



కలెక్టరేట్ వద్ద అంగన్‌వాడీల నినాదాలు

కలెక్టరేట్ సోమవారం ధర్నాలు, నిరసనలతో దద్దరిల్లింది. అంగన్‌వాడీలు, మునిసిపల్ కార్మికులు, సమగ్రశిక్ష ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోరుతూ నిరసనలు కొనసాగించారు. సమస్యల పరిష్కారం కోరుతూ 108, 104 ఉద్యోగులు కూడా సమ్మె బాట పట్టనున్నారు. ఈ మేరకు అమరావతిలో మెడికల్ హెల్త్ ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబు, ఆరోగ్య శాఖ సీఈవోలకు సమ్మె నోటీసు అందించారు. మరోవైపు యూటీఎఫ్ రాష్ట్రశాఖ ఇచ్చిన పిలుపు మేరకు మంగళ, బుధ వారాల్లో విజయవాడలో నిర్వహించనున్న 36 గంటల ధర్నాకు హాజరు కాకుండా పోలీసులు నోటీసులు అందించారు.

పోరు గళం

- ధర్నాలతో దద్దరిల్లిన కలెక్టరేట్
- అంగన్‌వాడీలు, సమగ్రశిక్ష ఉద్యోగుల నిరసనలు
- కలెక్టరేట్ ముట్టడికి మునిసిపల్ కార్మికుల యత్నం...అడ్డుకున్న పోలీసులు
- సమ్మె సైరన్ మోగించిన 108,104 ఉద్యోగులు
- అంగన్‌వాడీ ఉద్యమంపై నిఘా.. ఎస్మా అమలుకు చర్యలు .. సిబ్బంది వివరాల సేకరణ
- విజయవాడ ధర్నాకు హాజరు కాకుండా యూటీఎఫ్ నాయకులపై పోలీసు నిర్బంధం

అంగన్‌వాడీలపై ఎస్మా దుర్మార్గం..

ఏలూరు కలెక్టరేట్/ఏలూరు టూటౌన్, జనవరి 8 : సమస్యల పరిష్కారానికి సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలపై ఎస్మా ప్రయో గించడం దుర్మార్గమని రాజకీయ పక్షాలు, కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల రౌండ్‌టేబుల్ సమా వేశం ఖండించింది. కలెక్టరేట్ వద్ద సోమవారం అంగన్‌వాడీ ధర్నా శిబిరంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆర్.లింగరాజు అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. టీడీపీ నాయకుడు చోడే వెంకటరత్నం, సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజనాల రామ్మోహన్‌రావు, జనసేన నాయకుడు దుర్గాప్రసాద్, బీఎస్పీ నాయకుడు నేతల రమేష్‌బాబు మాట్లాడారు. శాంతియుతంగా 28 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలపై ఎస్మా ప్రయోగం అప్రజాస్వామికమని విమర్శించారు. చర్చలు జరిపి పరిష్కారం చేయకుండా బెదిరింపులకు దిగడం జగన్ ప్రభుత్వ మూర్ఖత్వానికి నిదర్శనమన్నారు. ఏపీ ఎన్జీవో నగర కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడారు. కార్మిక సంఘాల నాయకులు బి.వెంకట్రావు, బుచ్చిబాబు, కృష్ణమాచార్యులు, డి.ఎస్.వి.డి ప్రసాద్, నాగరాజు, భారతి తదితరులు ప్రసంగించారు. ఇదిలా ఉండగా అంగన్‌వాడీల 24 గంటల రిలే నిరాహార దీక్షలు మూడోరోజూ కొనసాగాయి. అంగన్‌వాడీలు చలిలో సైతం శిబిరం వద్దే రాత్రి నిద్రించారు.


మునిసిపల్ కార్మికులను అడ్డుకుంటున్న పోలీసులు

కలెక్టరేట్ ముట్టడికి యత్నం

నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద మునిసిపల్ కార్మి కులు సోమవారం సమ్మె కొనసాగించారు. ఏలూరు నగర పాలక సంస్థ కార్మికులతో పాటు చింతలపూడి, జంగారెడ్డి గూడెం మునిసిపాలిటీల కార్మికులు నల్లదుస్తులు ధరించి నిరసన తెలిపారు. మునిసిపల్ కార్మికులకు సీఎం జగన్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని మాత్రమే కోరుతున్నామని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు బండి వెంకటేశ్వరరావు అన్నారు. అనంతరం అక్కడ నుంచి ర్యాలీగా వెళ్లి కలెక్టరేట్ ముట్టడికి ప్రయత్నించడంతో స్వల్ప ఉద్రిక్తతకు దారి తీసింది. ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.సోమయ్య మాట్లాడుతూ ముస్సిపల్ కార్మికుల పట్ల ప్రభుత్వ చిన్నచూపు చూస్తోంద న్నారు. కలెక్టరేట్ వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాలరాజు, జాన్‌బాబు, ఎల్.కృష్ణ, డి.ఎన్.వి.డి ప్రసాద్, ఏపీ ముస్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు, అప్పలరాజు, నాగేశ్వరరావు, పుప్పాల కన్నబాబు, పద్మావతి, నారాయణరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఏపీ ప్రజానాట్య మండలి జిల్లా కన్వీనర్ కనకదుర్గారావు, విశ్వేశ్వరరావులు మద్దతు తెలిపారు.

గుంజీలతో సమగ్రశిక్ష ఉద్యోగుల నిరసన

సమగ్రశిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కొనసాగుతున్న సమ్మె సోమవారం 20వ రోజుకు చేరుకుంది. దీనిలో భాగంగా సోమవారం ఉదయం ఉద్యోగులు కలెక్టరేట్ వద్ద గుంజీలు తీస్తూ వినూత్నంగా నిరసన తెలిపారు. జేఏసీ నాయకుడు భగవాన్ తదితరులు మాట్లాడుతూ తమ డిమాండ్లను పరిష్కరించాలని, విధుల్లో చేరాలని నోటీసులు ఇస్తే తాము బెదిరేది లేదని హెచ్చరించారు.


గుంజీలు తీస్తున్న సమగ్రశిక్ష ఉద్యోగులు

అంగన్‌వాడీలపై నిఘా

అంగన్‌వాడీ ఉద్యమంపై ప్రభుత్వం నిఘాపెంచింది. ఉద్యమ కారుల సంఖ్య, ఆందోళన తీరుపై సమగ్ర సమాచారాన్ని సేకరిస్తోంది. రెండురోజులుగా నిఘా శాఖ, జిల్లా ఉన్నతాధికారులు సమాచారం సేకరిస్తున్నారు. వీరికి నోటీసులు జారీ చేయనున్నట్టు తెలుస్తోంది. జిల్లాలో నూరు శాతం సమ్మెలో ఉన్నారు. జిల్లాలో అంగన్‌వాడీలు, ఆయాలు, మినీ వర్కర్లు కలిపి మొత్తం 2,300 మంది ఉన్నారు. 2,150 అంగన్‌వాడీ సెంటర్లు ఉన్నాయి. పశ్చిమ గోదావరి జిల్లాలో అంగన్ వాడీకేంద్రాలు 1523 ఉండగా టీచర్లు 1,540, మినీ టీచర్లు 75 , సహాయకులు 1,541 మంది ఉన్నారు. అంగన్వాడీలు సమ్మె విరమించి 5 వ తేదీ నుంచి విధుల్లో చేరకుంటే నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టనున్నట్టు కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్ ద్వారా ఇంతకుముందే ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అయినా ఉద్యమం ఆప లేదు. ప్రభుత్వం ఇచ్చిన గడువు ముగిసి సోమవారం నాటికి మూడు రోజులెంది. దీంతో ఎస్మా చట్టంతో అణచివేసేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్టు తెలుస్తోంది .

నోటీసులకు స్పందించింది పది మందే!

ఏలూరు ఎడ్యుకేషన్ : తమ డిమాండ్ల సాధన కోసం గతనెల 21 నుంచి నిరవధిక సమ్మెబాట పట్టిన సమగ్రశిక్ష అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు విధుల్లోకి చేరాలంటూ మొత్తం 354 మందికి జిల్లా అధికారులు జారీచేసిన షోకాజ్ నోటీసులకు స్పందించిన కొందరు సోమవారం స్వల్పసంఖ్యలోనే విధులకు హాజరయ్యారు. విధులకు హాజరైనవారిలో పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్లు, ఐఈఆర్టీలు, మెసెంజర్లు కలిపి పదిమంది ఉన్నారని, మెజార్టీ సంఖ్యలో ఉద్యోగులు సమ్మెలోనే కొనసాగుతున్నారని ఎస్ఎస్ఏ అధికార వర్గాలు వెల్లడించాయి. గత శనివారం జారీ చేసిన షోకాజ్ నోటీసుల ప్రకారం వారం రోజుల గడువును ఉద్యోగులకు విధించిన విషయం విదితమే. మరికొందరు ఉద్యోగులు క్యాజువల్ లీవుపై ఉన్నారని అధికారులు వివరించారు.

యూటీఎఫ్ నాయకులపై నిర్బంధం

ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉంచిన ఆర్థిక బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ యూటీఎఫ్ రాష్ట్రశాఖ ఇచ్చిన పిలుపు మేరకు మంగళ, బుధవారాల్లో విజయవాడలో నిర్వహించనున్న 36 గంటల ధర్నాను భగ్నం చేసేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. యూటీఎఫ్ శ్రేణులు విజయవాడ ధర్నాకు హాజరుకాకుండా నిలువరించేందుకు ముందస్తుగా జిల్లా వ్యాప్తంగా సీఆర్పీసీ సెక్షన్ 149 కింద సోమవారం రాత్రి నోటీసులను ఇచ్చారు. ధర్నాకు అనుమతి లేదని నోటీసుల్లో స్పష్టం చేసిన పోలీసులు ఒకవేళ నోటీసు నిబంధలను ధిక్కరించి ధర్నాకు వెళితే సెక్షన్ 30 పోలీసు చట్టాన్ని ధిక్కరించినట్టుగా పరిగణించి చట్టపర చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారని యూటీఎఫ్ నాయకులు వెల్లడించారు. ఏలూరు, ముదినేపల్లి, ద్వారకాతిరుమల, నూజివీడు, కైకలూరు, చింతలపూడి, చాట్రాయి, నిడమర్రు, దెందులూరు తదితర మండలాల్లోని సంఘ నాయకులతో పాటు, జిల్లాస్థాయి నాయకులకు సోమవారం సాయంత్రం నుంచే నోటీసులు ఇస్తున్నారని, మరికొందరు అందుబాటులో లేకపోవడంతో వారి ఆచూకీ కోసం ఆరా తీస్తున్నారని వివరించారు. కొన్నిచోట్ల యూటీఎఫ్ నాయకులను హౌస్ అరెస్టులు చేశారని తెలిపారు. పోలీసులు ఎక్కడికక్కడ జల్లెడ పడుతుండడంతో యూటీఎఫ్ కేడర్ పలుచోట్ల అజ్ఞాతంలోకి వెళ్లిపోగా, మరికొందరు వివిధ మార్గాల్లో విజయవాడకు చేరుకునేందుకు ఎవరికి వారే ఏర్పాట్లు చేసుకున్నారు.


ద్వారకా తిరుమల పోలీసుల అదుపులో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి దేవానంద్


అమరావతిలో సచివాలయం వద్ద ఉద్యోగుల నినాదాలు

108,104 ఉద్యోగుల సమ్మె సైరన్

ఏలూరు ఎడ్యుకేషన్/తాడేపల్లిగూడెం రూరల్, జనవరి 8 : తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ 108, 104 ఉద్యోగులు సమ్మె సైరన్ మోగించారు. సోమవారం ఉద్యోగ సంఘ నేతలు అమరావతిలో మెడికల్ హెల్త్ ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబు, ఆరోగ్యశాఖ సీఈవోలకు సమ్మె నోటీసు అందించారు. ఈనెల 23 వరకు వివిధ రీతుల్లో నిరసన తెలుపుతామని అప్పటికీ ప్రభుత్వం దిగి రాకపోతే సమ్మెకు వెళతామని నోటీసులో పేర్కొన్నారు. మంగళవారం ఉద్యోగ సంఘ జిల్లా కమిటీలు జిల్లా కలెక్టర్, డీఎంహెచ్‌వో, ఆరోగ్య కో-ఆర్డినేటర్ తదితర ప్రతినిధులకు సమ్మె నోటీసులు ఇవ్వాలని నిర్ణయించారు. కాగా ఈ సమాచారంతో జిల్లాలో ఈ అంబులెన్స్ సేవలను నిర్వహిస్తోన్న అరబిందో సొసైటీ ప్రతినిధులు అప్రమత్తమయ్యారు. ఒకవేళ సిబ్బంది సమ్మెబాట పడితే వైద్యసేవలకు విఘాతం కలుగకుండా ముందస్తుగా ప్రత్యామ్నాయ చర్యలపై ఏర్పాట్లు చేస్తున్నట్టు అంబులెన్స్ సేవల జోనల్ మేనేజర్ గణేశ్ వెల్లడించారు. ఏలూరు జిల్లాలో 108 అంబులెన్స్ వాహనాలు 28 ఉండగా, ఒక్కో వాహనంలో పైలట్ (డ్రైవర్), ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (ఈఎంటీ) విధులు నిర్వర్తిస్తుంటారు. ఒక్కో వాహనం రోజుకి సగటున 5 కేసులు (కాల్స్)కు వైద్యసేవలందిస్తోంది. ఇక 104 అంబులెన్స్ వాహనాలు 45 ఉండగా, ఒక్కో వాహనంలో డ్రైవర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ విధులు నిర్వర్తిస్తుంటారు. పశ్చిమ గోదావరి జిల్లాలో 108 వాహనాలు 21 ఉండగా 96 మంది వివిధ విభాగాల సిబ్బంది పనిచేస్తున్నారు. 104 వానాలు 21 ఉండగా 42 మంది విధులు నిర్వహిస్తున్నారు. ఈ మొత్తం సిబ్బందిని అరబిందో సొసైటీ ద్వారా అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన నియమించుకోగా, వీరికి వేతనాలను ప్రభుత్వం అరబిందో సొసైటీకి చెల్లిస్తోంది. 104, 108 వాహనాల్లో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ సిబ్బంది తమను రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోని ఆప్కాస్ (ఏపీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల కార్పొరేషన్) పరిధిలోకి తీసుకు రావాలని, ప్రభుత్వ వైద్యకళాశాలల్లో నియామకాలు చేపట్టిన మెడికల్ టెక్నీషియన్ పోస్టుల్లో ఇప్పటివరకు తాము అందించిన సర్వీసుకు వెయిటేజీ ఇవ్వాలని ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. సమ్మెపై ఇంత వరకు అరబిందో సొసైటీకి ఉద్యోగులెవరూ నోటీసులివ్వలేదని సొసైటీ జోనల్ మేనేజర్ గణేశ్ వివరించారు.


దగ్ధమైన పూరిల్లు

వృద్ధుడి సజీవ దహనం

కలిదిండి, జనవరి 8 : అగ్ని ప్రమాదంలో ఓ వృద్ధుడు సజీవ దహనమయ్యాడు. కలిదిండి మండలం మూల్లంక పంచాయతీ పరిధిలోని చినపుట్లపూడికి చెందిన శీలం నాగేశ్వరరావు (75) కుమారులు ఉపాధి నిమిత్తం వేరే ప్రాంతంలో ఉండటంతో ఒంటరిగానే జీవిస్తున్నాడు. ఆదివారం రాత్రి ఆయన తన పూరింట్లో నిద్రిస్తుండగా, షార్ట్ సర్క్యూట్‌తో మంటలు ఎగసిపడి సజీవ దహనమయ్యాడు. అతడికి ఇద్దరు కుమారులు ఉన్నారు. మూల్లంక సర్పంచ్ మహదేవ విజయ్, వీఆర్వో డేవిడ్, పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

నేటి నుంచి 18 వరకు సంక్రాంతి సెలవులు

ఏలూరు ఎడ్యుకేషన్, జనవరి 8 : జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలకు మంగళవారం నుంచి ఈనెల 18 వరకు, మిషనరీ పాఠశాలలకు ఈనెల 10 నుంచి 18 వరకు సంక్రాంతి సెలవులను ఇస్తున్నట్టు డీఈవో పి.శ్యాంసుందర్ ఓ ప్రకటనలో తెలిపారు. సెలవుల అనంతరం 19న పాఠశాలలు ప్రారంభమవుతా యన్నారు. సెలవు రోజుల్లో ప్రైవేటు పాఠశాలలు తరగతులు నిర్వహించరాదని, ఈ మేరకు డీవైఈవోలు, ఎంఈవోలు, డీసీఈబీ సభ్యులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

డీఎల్ఎడ్ సెమిస్టర్ పరీక్షకు 62 మంది హాజరు

ఏలూరు ఎడ్యుకేషన్, జనవరి 8 : డిప్లమో ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీఎల్ఎడ్) సెమిస్టర్ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు జరిగిన రెండో సెమిస్టర్ పరీక్షకు జిల్లాలో 64మంది విద్యార్థులు దరఖాస్తుచేసుకోగా ఇద్దరు గైర్హాజరయ్యారని డీఈవో శ్యాంసుందర్ ఓ ప్రకటనలో తెలిపారు. పరీక్ష ప్రశాంతంగా ముగిసిందన్నారు.


వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్

సంతృప్తి స్థాయిలో అర్జీలు పరిష్కరించాలి

- కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్

ఏలూరు కలెక్టరేట్, జనవరి 8 : జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీలను అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందనలో ప్రజల నుంచి మొత్తం 374 అర్జీలను అధికారులు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ స్వీకరించిన అర్జీల పరిష్కారంపై తీసుకున్న చర్యలు, అర్జీదారుల్లో సంతృప్తిస్థాయి పెరిగేలా ఉండాలన్నారు. గడువులోగా అర్జీలు పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, పెండింగ్ దరఖాస్తులు బియాండ్ ఎస్.ఎల్.ఏలోకి వెళ్లకుండా చూసుకోవాలన్నారు. జేసీ బి.లావణ్యవేణి, డీఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, ఆర్డీవో ఖాజావలీ, డీఆర్‌డీఏ పీడీ విజయరాజు, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

కోడి పందేలు, పేకాటలు నిర్వహిస్తే కఠిన చర్యలు

- ఎస్పీ మేరీ ప్రశాంతి

ఏలూరు క్రైం, జనవరి 8 : సంక్రాంతి పండుగ రోజుల్లో సంప్రదాయ క్రీడల పేరిట కోడి పందేలు, పేకాటలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ మేరీ ప్రశాంతి సోమవారం ఓ ప్రకటనలో హెచ్చరించారు. కోడి పందేలు నిర్వహించే వారిపై, కోడి కత్తులు తయారు చేసే వారిపై, పేకాటలు నిర్వహించే వారిపై యువత ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని, కేసుల్లో చిక్కుకుంటే భవిష్యత్ అంధకారం అవుతుందని, ఇతర దేశాల్లో ప్రభుత్వ ఉద్యోగాలు పొందేందుకు, పాస్‌పోర్టు పొందేందుకు కేసులు అడ్డంకిగా మారుతాయని గ్రహించాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగు తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీస్ స్టేషన్‌కు గాని, డయల్ 100కు, 112 లేదా 83329 59175కు, ఎస్ఈబీ టోల్ ఫ్రీ నెంబర్ 14500కు లేదా ఫోన్ నెంబర్ 073826 23669కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు.

చీపురుగూడెం సచివాలయంపై పార్టీల జెండాలు కట్టి నిరసన

చాట్రాయి, జనవరి 8 : చీపురుగూడెం గ్రామ సచివాలయంపై టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు సోమవారం తమ పార్టీ జెండాలు కట్టి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధుల తీరుపై నిరసన తెలిపారు. సుమారు ఇరవై రోజుల నుంచి గ్రామ సచివాలయంపై వైసీపీ జెండా ఎగురుతోంది. స్థానిక ప్రతిపక్ష నాయకులు వైసీపీ జెండా తొలగించాలని సచివాలయ సిబ్బందిని కోరినా వారు స్పందించలేదు. దీనిపై డిసెంబరు 25వ తేదీన 'ఆంధ్యజ్యోతి'లో 'గ్రామ సచివాలయమా? వైసీపీ కార్యాలయమా?' శీర్షికన కథనం వచ్చింది. మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో సోమవారం టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు సోమవారం తమ పార్టీ జెండాలను కూడా కట్టి నిరసన తెలిపారు. ఇప్పటికైనా సమస్య పరిష్కరించాలని అధికారులను డిమాండ్ చేశారు. నూజివీడు నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షుడు చీకటి చెన్నారావు, మండల పార్టీ అధ్యక్షుడు మరిడి చిట్టిబాబు, టీడీపీ నాయకులు బొట్టు లక్ష్మణరావు, సుబ్బారావు, రవి కుమార్,దేవా, జనసేన నాయకులు పరసా గోపి, వంశీ, బీజేపీ నాయకుడు సిరిమళ్ళ కృష్ణయ్య పాల్గొన్నారు.


చీపురుగూడెం సచివాలయంపై టీడీపీ, జనసేన, బీజేపీ జెండాలు కట్టి నాయకుల నిరసన

రబీ ప్రణాళిక సిద్ధం



- మొత్తం పంటల సాగు 2.80 లక్షల ఎకరాలు
- వరి పంట సాగు 98 వేల726 ఎకరాలు
- మొక్కజొన్న 1,04,261 ఎకరాలు

ఏలూరు సిటీ, జనవరి 8: జిల్లాకు సంబంధించి రబీ సాగు ప్రణాళిక సిద్ధమైంది. జిల్లాలో ఇప్పటికే సార్వా వరి సాగు పూర్తి కావాల్సి వచ్చింది. రబీలో వివిధ పంటల సాగుపై జిల్లా వ్యవసాయ శాఖ ఒక ప్రణాళిక రూపొందించింది. జిల్లా వ్యాప్తంగా రబీ సీజన్‌లో 2లక్షల 80వేల 673 ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతాయని, ఇదే సాధారణ విస్తీర్ణంగా వ్యవసాయ శాఖ ప్రణాళికలో పేర్కొంది. రబీలో 98,726 ఎకరాల్లో వరి సాగు, లక్షా 4వేల 261 ఎకరాల్లో మొక్క జొన్న, కందులు 25 ఎకరాలు, పెసలు 16,963 ఎకరాలు, మినుములు 25,088 ఎకరాలు, బొబ్బర్లు 32 ఎకరాలు, ఉలవలు 378 ఎకరాలు, వేరుశనగ 2515 ఎకరాలు, నువ్వులు 124 ఎక రాలు, సన్‌ఫ్లవర్ 336 ఎకరాలు, ఆవాలు 54 ఎకరాలు, చెరకు 4,710 ఎకరాలు, పొగాకు 27,364 ఎకరాల్లో సాగు చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ నిర్ణయించింది.

4,931 ఎకరాల్లో వరి నాట్లు పూర్తి

రబీ వరి సాగులో 4,936 ఎకరాల్లో నారుమళ్లు వేయాల్సి ఉండగా ఇప్పటివరకు 2,060 ఎకరా ల్లో వేయగా 4,931 ఎకరాల్లో నాట్లు వేశారు. జిల్లాలో 41.73 శాతం వరి నారుమళ్లు, 4.99 శాతం నాట్లు పూర్తైనట్టు చెబుతున్నారు. ఇప్పటికే 35 వేల 871 ఎకరాల్లో (34.41 శాతం) మొక్కజొన్న సాగు ప్రారంభమైంది. అపరాల సాగులో ఇప్పటికే 4,264 ఎకరాల్లో పెసర, 4,182 ఎకరాల్లో మినుము, 42 ఎకరాలలో ఉలవలు సాగు చేపట్టారు. నూనె పంటలు 3,029 ఎకరాల్లో సాగు చేయాలని నిర్ణయించగా వేరుశనగ సాగు 833 ఎకరాల్లో ప్రారంభమైంది. వాణిజ్య పంటల విషయానికి వస్తే 32,074 ఎకరాల్లో సాగు చేయాలని నిర్ణయించగా ఇప్పటివరకు చెరకు 698 ఎకరాల్లో, పొగాకు 12 వేల 593 ఎకరాల్లో సాగు మొదలైంది.

రబీలో 2,80,673 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకోగా ఇప్పటివరకు అన్ని పంటలు కలిపి 63,415 ఎకరాల్లో సాగు ప్రారంభమైనట్టు జిల్లా వ్యవసాయ శాఖ నివేదికల ద్వారా తెలుస్తోంది.


ధర్నా చేస్తున్న ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లు

12 వేల ఆటోలు నిలిపివేత

» ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు వద్దంటూ బంద్

భీమవరం క్రైం, జనవరి 8 : రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు ఆలోచనను మానుకోవాలని, ఆటో డ్రైవర్ల కుటుంబాలను రోడ్డున పడేయవద్దంటూ జిల్లా అంతటా సోమవారం ఒక రోజు బంద్‌ను విజయవంతం చేశారు. జిల్లా మొత్తం మీద 12 వేల ఆటోలను నిలిపివేశారు. 90 శాతం ఆటో డ్రైవర్లు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నట్టు యూనియన్ జిల్లా నాయకులు ఐంటి సత్యనారాయణ తెలిపారు. భీమవరంలో 2,000, తణుకు 3,500, తాడేపల్లిగూడెం 3,000, నర్సాపురం 1,000, పాలకొల్లు 700, గణపవరం 800, ఆకివీడు 500, జువ్వలపాలెం, వీరవాసరం, నౌదూరు, మార్టేరు ప్రాంతాల నుంచి ఆటో డ్రైవర్లు బంద్‌లో పాల్గొన్నారని వివరించారు.

మా కడుపు కొట్టొద్దు : భీమవరంలో ఆటోల ర్యాలీ

ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామనడం తమ పొట్ట కొట్టడమేనని, ఏ పార్టీ అయినా, ఏ ప్రభుత్వమైనా స్వార్థ రాజకీయాల కోసం ఇబ్బందికి పథకాలు ప్రవేశపెట్టి తమ కుటుంబాలను రోడ్డున పడేయవద్దని ఆటో యూనియన్ నేతలు, డ్రైవర్లు వాపోయారు. 'మా కడుపు కొట్టొద్దంటూ' నిరసన వ్యక్తం చేశారు. జిల్లాలోని వివిధ పట్టణాల్లో ఆటో కార్మికులంతా సోమవారం ఉదయం నుంచి తమ ఆటోలను పక్కనపెట్టి ర్యాలీ చేశారు. భీమవరంలో 28 ఆటో యూనియన్లు ఏకతాటిపైకి వచ్చి తమ ఎదుర్కొంటోయే సమస్యలపై నినదించారు. ప్రకాశం చౌక్ సెంటర్లో రెండు వేల మందికిపైగా ఆటో కార్మికులు కదం తొక్కుతూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు ఐంటి సత్యనారాయణ, పట్టణ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు వంపన గోపి, ఆరేపల్లి బాలాజీ, గోపాలకృష్ణ, సతీష్, జగన్మోహనరావు, గుల్లిపల్లి శ్రీను, సురేష్‌స్వామి, వెంకటరమణ, ఏసు రత్నం, దానియేల్, శ్రీను, ములుగుర్తి కృష్ణ, రవి, శివ, అన్నవరం, బాబీ, హరిబాబు, వాసు, చిన్న సత్యనారాయణ, ముఖ్యనేతలు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెంలో 24 గంటల నిరసన దీక్ష

తాడేపల్లిగూడెం రూరల్, జనవరి 8: నిరుద్యోగులమైన తాముతా ఆటో వృత్తిలో జీవనోపాధి పొందుతున్నాం. మహిళలకు ఆర్టీసీ బస్‌ల్లో ఉచిత ప్రయాణం అని మేనిఫెస్టోలో పెట్టడంతో తమ కుటుంబాలను రోడ్డున పడతాయని యూనియన్ నేతలు వాపోయారు. తాడేపల్లిగూడెంలో సోమవారం ఉదయం ఆరు నుంచి 24 గంటల నిరసన దీక్ష చేపట్టారు. తమ కడుపు కొట్టొద్దని నినాదాలు చేశారు. జిల్లా యూనియన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్ సంఘీభావం తెలిపారు. యూనియన్ పట్టణ అధ్యక్షుడు కండ్రెడ్డి వెంకటేశ్వరరావు, సెక్రటరీ బి.ఎస్.వి. వరప్రసాద్, ఉపాధ్యక్షులు పురుషోత్తం, విజయ్ తదితరులు నాయకత్వం వహించారు.


నినాదాలు చేస్తున్న ఆటో వర్కర్లు

ఉచిత ప్రయాణ హామీని రద్దు చేయాలి : తణుకులో నిరసన

తణుకు, జనవరి 8: అన్ని రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టో నుంచి ఆర్టీసీ ఉచిత ప్రయాణం హామీని రద్దు చేయాలని కోరుతూ సోమవారం నిరసన తెలిపారు. పట్టణంలో అన్ని ఆటో యూనియన్లు బంద్ నిర్వహించాయి. పలు ఆటో యూనియన్ సంఘాల నాయకులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

న్యాయం చేస్తాం: ఎమ్మెల్యే నిమ్మల

పాలకొల్లు టౌన్, జనవరి 8: ఆటో డ్రైవర్లకు నష్టం కలగకుండా ప్రత్యామ్నాయంగా న్యాయం చేస్తామని ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. స్థానిక కార్యాలయంలో సోమవారం ఆటో డ్రైవర్ల ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆర్టీసీలో ఉచిత ప్రయాణంవల్ల నష్టం కలగకుండా టీడీపీ, జనసేన కూటమి ఆలోచన చేస్తుందని చెప్పారు. జగన్ ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లు నష్టపోతున్నారని చెప్పారు.


నిమ్మలకు వినతిపత్రం అందజేస్తున్న సంఘ నేతలు

రేషన్‌షాపులు, వాహనాల పరిశీలన

పాలకొల్లు టౌన్, జన వరి 8: పట్టణం, మండలంలోని రేషన్‌షాపులను, ఎండీయూ రేషన్ వాహనాల ను స్టేట్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్లు ఇంఛార్జిలు జె. కిరణ్‌కుమార్ సోమవారం పరిశీలించారు. సివిల్ సప్లయ్ గోడౌన్‌ను పరిశీలించి సరుకుల నిల్వలను, కాటాను పరిశీలించారు. అనంతరం లంకలకోడేరు హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనం పథకాన్ని పరిశీలించారు. వంటకాలను రుచి చూశారు. ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు సక్రమంగా అందజేయాలన్నారు. సివిల్ సప్లయ్ డిప్యూటీ తహసీల్దార్ డి.సత్యనారాయణ, వీఆర్వోలు పాల్గొన్నారు.

ఉపాధి కల్పించడమే ధ్యేయం

ఉండి, జనవరి 8 : ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించే వారి జీవనోపాధికి తోడ్పాటు అందించాలన్నదే తమ ధ్యేయమని ఎస్ఎంఎం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (వెస్ట్) కొప్పర్తి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ఉండి మండలం ఎన్ఆర్‌పిఅగ్రహారంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ శిక్షణ కేంద్రంలో ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ మేళా కార్యక్రమం జరిగింది. ప్రిన్సిపాల్ వేట్ల శ్రీనివాసరాజు అధ్యక్షత వహించారు. కొప్పర్తి మాట్లాడుతూ, కళాశాలలో కార్పెంటర్, టైలరింగ్ ప్రత్యేక శిక్షణ అందించడం అభినందనీయమన్నారు. శిక్షణ పూర్తి చేసినవారికి రూ.15వేలు విలువైన ఉపకరణములు ఉచితంగా అందించడం, డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్‌మౌళి, పి.శాంతన్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఈడీ కొప్పర్తి

తేనెటీగల పెంపకంపై అవగాహన

తాడేపల్లిగూడెం రూరల్, జనవరి 8: ఉద్యాన పంటలు లాభదాయకంచేయడానికి పలు రకాల కుటీర పరిశ్రమలు పరిచయడం చేయడం జరుగుతుందని ఉద్యాన విశ్వవిద్యాలయ విస్తరణా సంచాలకులు ఈ.కరుణశ్రీ పేర్కొన్నారు. వెంకట్రామన్నగూడెంలో డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని కేవీకే ఆధ్వర్యంలో తేనెటీగల పెంపకం, పండ్ల, కూరగాయలు, పూలసాగులో విలువ ఆధారిత ఉత్పత్తులపై అవగాహన కల్పించారు. శిక్షణ ఐదు రోజులు కొనసాగుతుందన్నారు. శాస్త్రవేత్తలు జి. శాలిరాజు, కె.వెంకట సతీష్ పాల్గొన్నారు.

రిపబ్లిక్ పెరేడ్‌కు సాయికిరణ్

భీమవరం, జనవరి 8 : స్థానిక శ్రీ వేంకటేశ్వర డిగ్రీ కళాశాలలో బీఎస్సీ చదువుతున్న దుద్దుపూడి సాయికిరణ్ ఢిల్లీలో జరిగే రిపబ్లిక్ డే పెరేడ్ కు ఎంపికైనట్లు ఎన్‌సీసీ అధికారి కెప్టెన్ శంకర్ తెలిపారు. 2017లో జరిగిన పెరేడ్‌లో ను పాల్గొన్నాడు. కళాశాల గ్రూపు 19 ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సీసీ యూనిట్ నుంచి రిపబ్లిక్ డే పెరేడ్ కు ఎంపిక కావడం గర్వకారణమని ప్రిన్సిపాల్ రవి కుమార్ చెప్పారు.



పైడికి జాతీయస్థాయి ప్రతిభా పురస్కారం

ఆకివీడు, జనవరి 8: ఎనిమిది నెలల నుంచే కరాటేలో ముద్దు చూపి ఇప్పటికే పలు గోల్డ్ మెడల్స్ సాధించిన గంగా పైడికి హైదరాబాద్ బస్సర్ర ఆడిటోరియంలో హై రేంజ్ వరల్డ్ రికార్డ్ నిర్వాహకులు జాతీయ స్థాయి ప్రతిభా పురస్కారం అందజేశారు. వివరాలను సోమవారం కోచ్ గంటా శ్రీను తెలియచేశారు. ఎమ్మెల్సీ దయానంద్ మాట్లాడుతూ, పైడి ఈ వయస్సులో అనేక టోర్నమెంట్‌లో పాల్గొనడం సామాన్యమైన విషయం కాదన్నారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అధికార్ జయంత్‌రెడ్డి, సరస్వతి ఉపాసకులు శర్మ, రుద్రరాజు రామకృష్ణారాజు, మంజుషా, మిస్ గ్లోబల్ సంధ్య ఉన్నారు.


పురస్కారం అందుకుంటున్న పైడి

సేవలపై సన్నగిల్లిన ఆసక్తి!



» పుట్టిపెరిగిన ఊరిని పట్టించుకోని ఎన్ఆర్ఐలు
» తల్లిదండ్రులకు మమతానురాగాలు నిల్
» సాయమడిగితే సినిమా కష్టాలు..
» ఉమ్మడి పశ్చిమలో సుమారు 35 వేల మంది
» నేడు ప్రవాస భారతీయ దివస్

నిడమర్రు జనవరి 8 : ఒకప్పుడు విదేశాలకు వెళ్లిన ప్రతి ఎన్ఆర్ఐ దేశం కోసం పాటుపడే వారు. కన్నతల్లి కంటే పుట్టిన దేశం గొప్పదని భావించి సేవ చేయడానికి తహతహలాడేవారు. కానీ నేడు దేశం కోసం సేవచేసే ఎన్ఆర్ఐలను వేళ్లతో లెక్కపెట్టొచ్చు. తాను పుట్టిన పెరిగిన ఊరికి ఎంతో కొంత సేవ చేయాలనే భావన నాటి ఎన్ఆర్ఐలకు మెండుగా ఉండే నేడు ఆ ఊసే తీయడం లేదు. తాము సంపాదించిన సొమ్ములో 10 నుంచి 30 శాతం వరకు పుట్టి పెరిగిన ఊరిలో ప్రజల కోసం వెచ్చించేవారు. జనవరి 9 ప్రవాస్ భారతీయ దివస్ సందర్భంగా వారి సేవలు గుర్తుచేసుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది.

'సేవల్లో వేగేశ్న ఫౌండేషన్‌దే పైచేయి

పశ్చిమ గోదావరిలో సేవల్లో ముందుండే ఎన్ఆర్ఐ కుటుంబంగా వేగేశ్న ఫౌండేషన్ వారిదే పైచేయి. వేగేశ్న అనంతకోటిరాజు విశాఖపట్నం కేంద్రంగా వేగేశ్న ఫౌండేషన్ ఏర్పాటుచేసి ఇప్పటి వరకు సుమారు 100 కోట్లు

వెకేషన్ కోసమే జన్మభూమి రాక!

విదేశాల్లో సెటిల్ అయిన కుటుంబాలు జన్మభూమికి ఓ వెకేషన్‌కు వస్తున్నట్టు భావిస్తున్నారు. మూడేళ్లకో నాలుగేళ్లకో వచ్చి సెలవులు సరదా తీర్చుకుని వెళ్తున్నారు పండుగలో, పబ్బానికో వస్తూ వెళ్తున్నారు. సహాయం అడిగితే సినిమా కష్టాలు చెబుతున్నారే తప్ప వెన్నుదన్నుగా నిలబడడం లేదు. కరోనా తర్వాత భారతదేశం ముఖం చూడడం లేదు. లాక్‌డౌన్ ఉద్యోగం అని సర్దేసిం రాబోవడం మానేశారు. పిల్లల చదువు పేరుతో వ్యక్తి వ్యాపారాలు ఒత్తిడి పేరుతో కొంత సమయం కూడా కేటాయించలేకపోతున్నారు. కరోనా లాక్‌డౌన్ తర్వాత అధికంగా కొంత ఇబ్బందులు పడుతున్నట్లు ఎన్ఆర్ఐలు చెబుతున్నారు. సేవ కు లాక్‌డౌన్ పడ్డట్టింది. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జనాభా 40,50,000 మంది కాగా, వారిలో ఎన్ఆర్ఐలు సుమారు 25 వేల నుంచి 35 వేల మంది ఉన్నారు.

పైబడిన వివిధ సేవా కార్యక్రమాలకు ఖర్చుచేశారు. ద్వారకాతిరుమలలో విర్ట్ హాస్పిటల్ నిర్మించడంతో పాటు పెదతిరుపతిలో వెంగమాంబ అన్నసమారాధన భవనం నిర్మించారు. ఆదివిశిలకుకు చెందిన పాపోలు వీరాస్వామి, అప్పారావు ఫౌండేషన్ పేరుతో ఎన్నో విద్య వైద్య సేవా కార్యక్రమాలతో పాటు యువత కు దుబాయిలో ఉపాధి కల్పిస్తున్నారు. వసుధా ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవలు నిర్వహిస్తున్నారు.

జన్మభూమికి సేవ చేసే వారేరీ..?

నాడు వందల సంఖ్యలో ఎన్ఆర్ఐలు ఉంటే వాళ్లల్లో పదుల సంఖ్యలో సేవకు సిద్ధమయ్యే వారు. కానీ నేడు లక్షల సంఖ్యలో ఉండగా సేవ చేసేవారు పదుల సంఖ్య కూడా దాటడం లేదు. ఇటీవల విదేశీ ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటున్నాయి. విదేశాలు వెళ్లిన వెనక్కి చూడడంలేదు. జన్మభూమికి సేవ చేయడంలో ముందుకు రావడం లేదు. గతం ప్రభుత్వాలు ఎన్ఆర్ఐలతో సమావేశాలు పెట్టి పొత్తు హించేవారు. ఇటీవల వారిని కలసిన పాపాన పోలేదు. దీంతో వారికి జన్మభూమి సేవ చేయాలనే ఆలోచన రావడం లేదు.

ప్రతి గ్రామంలో వీధికొకరు..

ఒకప్పుడు మండలానికి ఇద్దరో ముగ్గురో ఉండంది వారు. నేడు వీధికో ఎన్ఆర్ఐ ఉంటున్నారు. అమెరికా, కెనడా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, యూకే, అరబ్ దేశాల్లో సెటిలైన భారతీయులు కోకొల్లలు. యూకే, యూఎస్‌లో రాజకీయ, ఆర్థిక వ్యవస్థల్లో భారతీయ ఎన్ఆర్ఐలదే కీలకపాత్ర పోషిస్తున్నారు. అమెరికా కేబినెట్ మినిస్టర్ కృష్ణ మేకర్, యూకే ప్రధాని రుషి సునాక్ లను ఉదాహరణగా చెప్పవచ్చు.

విదేశాలవైపు యువత చూపు

ఉన్నత విద్యాభ్యాసం పూర్తి చేసిన యువత ఉపాధి కోసం విదేశాలవైపు చూస్తున్నారు. పెద్ద హోదా తోపాటు ఎక్కువ జీతభత్యాలు పొందవచ్చని పోటీపడుతున్నారు. అక్కడకు వెళ్లాక.. ఉన్నాకా.. సెటిల్ అయ్యాక.. తమ చుట్టున్నారే తప్ప కుటుంబం, మిత్రులు, తమ సొంత ఊరు గురించి ఆలోచించడం లేదు. తమ ఎదుగుదలకు మూలమైన విద్యాసంస్థలను పట్టించుకోవడం లేదు. పనులు ఒత్తిడిలో శుభ, అశుభకార్యాలు జరిగిన హాజరు కావడానికి ఖాళీ లేదని చెబుతున్నారు. తల్లిదండ్రులకు అనారోగ్యం వస్తే మిత్రుడికి ఫోన్ చేసి వైద్యం చేయిస్తున్నారు. మమతానురాగాలు పంచడం లేదు.

33 మంది సీఐలకు స్థానచలనం

ఏలూరు క్రైం, జనవరి 8 : ఏలూరు రేంజ్‌లో పనిచేస్తున్న పలువురు ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. కాకినాడ జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో పనిచేస్తున్న ఇన్‌స్పెక్టర్ కిషోర్‌బాబు, రాజమహేంద్రవరం టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ గణేష్, భీమ్మూరు సీఐ ఆర్.విజయకుమార్, తాడేపల్లిగూడెం టౌన్ ఇన్‌స్పెక్టర్ ఎస్.ఎస్.ఎస్.ఎస్. నాగరాజు, జీలుగుమిల్లి సీఐ బలుసూరి వెంకటేశ్వరరావు, ఏలూరు రేంజ్ వీఆర్‌లో ఉన్న ఇన్‌స్పెక్టర్ కె.శివాజీలను విజయవాడ పోలీస్ కమిషనరేట్‌కు బదిలీ చేశారు. విజయవాడ కమిషనరేట్‌లో పనిచేస్తున్న టూటౌన్ సీఐ ఎ.సుబ్రమణ్యం, గుణదల సీఐ వి. కృష్ణమోహన్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు పి.రామచంద్రరావు, అబ్దుల్ సలామ్, బి.బి.మురళీకృష్ణ, వి.జానకిరామయ్య, ఎస్‌ఈబీ ఇన్‌స్పెక్టర్ కె.వి. కృష్ణకుమార్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, సైబర్ క్రైంలో పనిచేస్తున్న ఇన్‌స్పెక్టర్ పి.సత్యానందం, ఎస్ఆర్‌పేట సీఐ బి.హెచ్. వెంకటేశ్వర్లు, గవర్నర్‌పేట సీఐ నాగమురళీ, కృష్ణలంక సీఐ ఎం.వి. దుర్గారావు, నున్న సీఐ కె. శ్రీనివాసరావు, ట్రాఫిక్ వన్ సీఐ సుధాకర్, ట్రాఫిక్ టు సీఐ కె. క్రిస్టోఫర్, ట్రాఫిక్ త్రి సీఐ ఐడీ సుదర్శనా, సీసీఎస్ సీఐలు ఎం.రామ్‌కుమార్, వి.శ్రీనివాసరావు, పోలీస్ కంట్రోల్ రూం ఇన్‌స్పెక్టర్ జె.వి. చిన్న మోహన్, వీఆర్‌లో ఉన్న ఆర్. అంకబాబులను ఏలూరు రేంజ్ వీఆర్‌కు బదిలీచేశారు. వీరికి ఒకటి రెండు రోజుల్లో పోస్టింగులు కల్పించనున్నారు. ఏలూరు రేంజ్ వీఆర్‌లో ఉన్న ఇన్‌స్పెక్టర్ వై.ఆర్.కె.శ్రీనివాస్‌ను కాకినాడలోని సర్పవరం సీఐగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న ఎ. మురళీకృష్ణను విజయవాడ పోలీస్ కమిషనరేట్‌కు బదిలీ చేశారు. కాకినాడలో దిశ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ వి.గోవిందరావును ఏలూరు రేంజ్ వీఆర్‌కు బదిలీ చేశారు. విజయవాడ దిశ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఇన్‌స్పెక్టర్ కె.వాసవిని తూర్పుగోదావరి జిల్లా దిశ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు. కడియం సీఐ పి.బి.జె. తిలక్‌ను పశ్చిమగోదావరి జిల్లా స్పెషల్ బ్రాంచ్‌కు బదిలీచేశారు. ఏలూరు రేంజ్ వీఆర్‌లో ఉన్న సీఐ కె.అప్పలస్వామిని సర్పవరం టౌన్‌కు బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న సీఐ జి. శ్రీనివాస్ యాదవ్‌ను కృష్ణా జిల్లా ఉయ్యూరు టౌన్ ఇన్‌స్పెక్టర్‌గా నియమించారు. ఈ మేరకు ఐజీ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఎస్ఐ అభ్యర్థులు 10, 11 తేదీల్లో రావాలి

ఏలూరు క్రైం, జనవరి 8: ఏపీ పోలీస్ రిక్రూట్‌మెంట్ ద్వారా తాత్కాలికంగా ఎంపికైన ఎస్‌సీటీ ఎస్ఐలు (సివిల్) (మేల్, ఫిమేల్), ఎస్‌సీటీ ఆర్ఎస్ఐలు (ఏపీఎస్పీ) (మెన్)కు ఎంపికైన అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఏలూరులోని డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కార్యాలయానికి ఈ నెల 10, 11 తేదీలలో హాజరు కావాలని ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.


గీతాలను ఆలపిస్తున్న కళాకారులు

ఆకట్టుకున్న 'పాహిరామ ప్రభో' గీతాలాపన

భీమవరం టౌన్, జనవరి 8 : త్యాగరాజ ఆరాధనోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి ఏఎస్ఆర్ నగర్‌లో ఆల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రంలో నిర్వహించిన పాహిరామ ప్రభో గీతాలాపాన సంగీత ప్రియులను ఆకట్టుకుంది. విజయవాడకు చెందిన పోతరి గౌరినాథ్ దర్శకత్వంలో మూడు గంటల పాటుసాగిన గాత్ర కచేరిలో భద్రాచల రామదాసు సంకీర్తనలు పాడి వినిపించారు. ముందుగా దాన్నాసి రాగం, ఆదితాళంలో తారక మంత్రము కోరిన దొరకను కీర్తనతో ప్రారంభించారు. సారాష్ట్ర రాగం ఆదితాళంలో తక్కువేమి మనకు, శంకరాభరణం రాగంలో శ్రీరామనామము మరువము, పాహిరామ ప్రభో, కాపీ రాగంలో చరణములే నమ్మితిని, కంభోజి రాగంలో యక్షరాలు తిలక కీర్తన, కేదారం రాగంలో రామ భక్తి సామ్రాజ్యం, పాహిరామ ప్రభో, కాపీ రాగంలో వంటి కీర్తనలను ఆలపించి భక్తి రసాన్ని రుచిచూపించారు. పాలపర్తి నాగేశ్వరరావు వయోలిన్, ఇంద్రకీలాద్రి శర్మ వేణువు, మంగళగిరి శ్రీధర్ మృదంగం, బిట్ర బాబు తబలా సహకారం అందించారు. పోతరి వాయుపుత్రవల్లి, భావశ్రీరశీల, బి భరతి, ఎం శ్రీనిధి, ఎన్ఎస్ కీర్తన, గౌరినాథ్ ఆలపించారు. వాఖ్యాతగా మల్లాప్రగడ శ్రీమన్నారాయణ వ్యవహరించారు. గాదిరాజు సుబ్బరాజు, సుబ్రహ్మణ్యం, చెరుకువాడ సోదరులు పాల్గొన్నారు.


ప్రభుత్వ కళాశాల జట్టుకు కప్పు అందజేస్తున్న ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు

డీఆర్‌జీలో బాల్‌బ్యాడ్మింటన్ ఎంపికలు

పెంటపాడు, జనవరి 8: డీఆర్ గోయెంకా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ఆదికవి నన్నయ యూనివర్సిటీ పరిధిలోని అంతర్ కళాశాలల బాల్ బ్యాడ్మింటన్ జట్టు సెలక్షన్స్ నిర్వహించారు. తొలుత విశ్రాంత అధ్యాపకులు అప్పారావు పోటీలను ప్రారంభించారు. పోటీలకు ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా ఆయా కళాశాల నుండి ఐదు టీంలు పాల్గొన్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.వెంకటేశ్వరరావు తెలిపారు. మొదటి స్థానంలో బిక్కవోలు ప్రభుత్వ కళాశాల విద్యార్థులు, రెండో స్థానంలో పెంటపాడు డీఆర్ గోయెంకా, మూడో స్థానంలో రాజమండ్రి ఎస్‌కెవిటీ కళాశాలకు చెందిన జట్టు విజేతలుగా నిలిచాయన్నారు. అనంతరం వీరిలో 10 మంది సభ్యులతో యూనివర్సిటీ జట్టును ఎంపిక చేశారు. ఫిబ్రవరిలో బెంగళూరులో జరిగే సౌత్ జోన్ యూనివర్సిటీ (జాతీయ స్థాయి పోటీలలో) పాల్గొంటారు. పీడీ అబ్బిరాజు, స్పోర్ట్ ఇన్‌చార్జి జి.విజయ్‌బాబు పర్యవేక్షణలో పోటీలు నిర్వహించారు. యూనివర్సిటీ అబ్జర్వర్ దేవానంద్, కమిటీ సభ్యులు మోహనరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శివారి సన్నిధిలో సినీ, బుల్లితెర నటుడు సాయినాథ్



ద్వారకాతిరుమల, జనవరి 8: చిన్న తిరు పతి క్షేత్రంలో శ్రీవారిని శ్రమకు ఆధ్యత్మం తెలుగుతెర వెలుగు విఖ్యాత టీవీ నటుడు సాయినాథ్ ఆన్నారు. తొలుత ఆయన స్వామి, అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ, తాను 18 సంవత్సరాల నుంచి బుల్లితెరలో దాదాపు 40 మెగా సీరియల్లో వివిధ్య పాత్రలు పోషిస్తున్నాడు. రాధిక, మురళీమోహన్‌లతో సీరియల్లలో నటించానన్నారు.


సీఐ సుభాష్‌తో చర్చిస్తున్న వీరాంజనేయులు, పచ్చిమట్ల

షాపుల తొలగింపులో ఉద్రిక్తత

» కోర్టు ఆదేశాలతో ఆక్రమణల తొలగింపునకు యత్నం
» అధికారులతో టీడీపీ, జనసేన నేతల సంప్రదింపులు
» వాయిదా కోరిన ఆక్రమణదారులు
» హామీ పత్రాలతో తాత్కాలికంగా సద్దుమణిగిన సమస్య

గణపవరం, జనవరి 8: పోలిస్‌బోర్ స్థలంలో దీర్ఘకాలంగా ఉన్న షాపుల తొలగింపులో ఉద్రిక్తత చోటు చేసుకుంది. మండలంలోని పిప్పరలో ఆర్అండ్‌బీ పోరంబోకు స్థలంలో సంవత్సరాల క్రితం ఏడు షాపులు నిర్మించారు. కోర్టు ఆదేశాల మేరకు సోమవారం పోలీసులు, రెవెన్యూ అధికారులు షాపుల తొలగింపును చేపట్టారు. సమాచారం తెలుసుకున్న టీడీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ పత్సమట్ల ధర్మరాజు, టీడీపీ నేత ఇందుకూరి రామకృష్ణంరాజు కార్యక్రతలతో కలిసి ఘటనస్థలానికి చేరుకున్నారు. సంక్రాంతి సందర్భంగా తాము తీవ్రంగా నష్టపోతామని,గడువు ఇవ్వించాలని గన్ని, పచ్చమట్లకు షాపు యాజమానులు మొరపెట్టుకున్నారు. స్థానిక, జిల్లా ఉన్నతాధికారులను తొలగింపును వాయిదా వేయాలని గన్ని ఫోన్ ద్వారా కోరారు. ప్రభుత్వ స్థలాలను దొరికే వరకు కోర్టు తీర్పునకు కట్టుబడి ఉంటామని రాతపూర్వకంగా షాపు యాజమానులు అధికారులకు హామీ పత్రాలు అందించారు.

మొగల్లు హైస్కూల్ హెచ్ఎంపై విచారణ

పాలకోడేరు, జనవరి 8 : మొగల్లు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎం.వి. త్రినాథ్‌పై వచ్చిన ఆరోపణలపై సోమవారం పాఠశాలలో ఉపాధ్యాయ సంఘ నాయకులు, గ్రామస్థుల ఆధ్వర్యంలో భీమవరం డిప్యూటీ శ్రీరామ్ విచారణ చేపట్టారు. చిన్నచిన్న తప్పులకే వేధిస్తున్నారంటూ యూటీఎఫ్, ఎస్టీయూ రాష్ట్ర, జిల్లా నాయకులు గోపి మూర్తి, కె.వి. రామచంద్రరావు, విజయరామరాజు, డీపీ పాండురంగారావులకు ఉపాధ్యాయులు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టారు.


విచారిస్తున్న డీవైఈవో

19న గొల్లలకోడేరులో ఇస్కాన్ మందిరం ప్రారంభం

భీమవరం టౌన్, జనవరి 8: పట్టణంలోని ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో ఈ నెల 19న గొల్లలకోడేరులో నూతనంగా నిర్మిస్తున్న ఇస్కాన్ మందిరంలో సంకీర్తన భవన విభాగాన్ని అంతర్జాతీయ సనాతన ధర్మ ప్రచారకులు భక్తి విలాస స్వామీజీ ప్రారంభిస్తారని ఇస్కాన్ ప్రాజెక్టు చైర్మన్, ఇస్కాన్ భీమవరం కేంద్ర పర్యవేక్షకుడు వంశీ కృష్ణ దాస్ తెలిపారు. స్థానిక ఏఎస్ఆర్ సేవాసమితి భవనంలో సోమవారం సమావేశం నిర్వహించి ఇస్కాన్ భవన ప్రారంభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. గోపాలకృష్ణదాసు, కృష్ణప్రేమ దాసు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

వరకట్న వేధింపులపై కేసు

ఏలూరు క్రైం, జనవరి 8 : వరకట్న వేధింపులపై సోమవారం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. వివరాలివి. ఏలూరు తంగెళ్లమూడికి చెందిన మడిచర్ల పావనిగంగకు గత ఏడాది మే 11న రాజమహేంద్రవరానికి చెందిన దానమురి వెంకట దుర్గారావుతో వివాహం జరిగింది. సమయంలో రూ.12.50 లక్షల నగదు, 10 కాసుల బంగారు ఆభరణాలు, ఆడపడు సారె అందించారు. అదనంగా కట్నం తీసుకురావాలని భర్తను వేధించడంతో బాధితులు ఫిర్యాదు మేరకు వెంకట దుర్గారావుపై ఏలూరు టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.

కుళాయి వద్ద మహిళల ఘర్షణ..

ఆకివీడు, జనవరి 8: దుంపగడపలో కుళాయి దగ్గర నీళ్లు పట్టుకొనే సమయంలో ఇద్దరి మహిళలు మధ్య వద్దారు. నీళ్ళ సత్యవతి అనే మహిళ దిన్ని తులసి రామలక్ష్మిని మెడలో టవలు వేసి గుంజడంతో రోడ్ పై పడిపోయింది. దీంతో ఆమె మోకాలుకు దెబ్బలు తగిలాయి. చికిత్స పొందుతోంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎస్ఐ బత్తిన నాగబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ముగ్గురు పేకాటరాయుళ్లపై..

ఆకివీడు, జనవరి 8: ముగ్గురు పేకాటరాయుళ్లపై సోమవారం కేసు నమోదు చేశారు. చెరుకుమిల్లిలో పేకాటాడుతున్నారన్న సమాచారం మేరకు దాడి చేసి ముగ్గురిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.2,800 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని ఎస్ఐ బత్తిన నాగబాబు తెలిపారు.

గ్యాస్ లీకై వ్యక్తికి గాయాలు

ఆకివీడు, జనవరి 8: వంట చేస్తుండగా గ్యాస్ లీకై ఓ వ్యక్తి గాయపడ్డారు. వివరాలివి. కుపనపల్లిలోని కుమ్మరపాలెంకు చెందిన దుర్గా సుందరం సోమవారం ఇంటిలో వంట చేస్తుండగా గ్యాస్ లీకై మంటలు చెలరేగడంతో అతడు గాయపడ్డాడు. క్షతగాత్రుడిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్నారు. ఎస్ఐ బత్తిన నాగబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ పగులగొట్టి రాగి వైరు చోరీ

ఏలూరు క్రైం, జనవరి 8 : ట్రాన్స్‌ఫార్మర్‌ను పగులగొట్టి దుండగులు రాగి వైరును చోరీ చేశారు. వివరాలివి. గార్లగుట్ల పంచాయతీ పరిధిలో చింతమనేని శ్రీరంగ సతీష్‌కుమార్ పొలంలో 33 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఉంది. ఈనెల 5న గుర్తు తెలియని దొంగలు ట్రాన్స్‌ఫార్మర్‌ను పగులగొట్టి 30 కేజీల రాగి వైరును అపహరించుకుపోయారు. దీంతో విజయరాయి ఏఈ పి.శ్రీనివాస్ ఏలూరు త్రీ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అపహరణకు గురైన రాగి వైరు విలువ రూ.1.30 లక్షలు ఉంటుందని పేర్కొన్నారు.

207 మంది బైండోవర్

ఆకివీడు, జనవరి 8: సంక్రాంతి పండుగ సందర్భంగా ముందస్తు చర్యల్లో భాగంగా మండలంలో 207మందిని బైండోవర్ చేశామని ఎస్ఐ బత్తిన నాగబాబు సోమవారం తెలిపారు. పేకాట, కోడిపందాలు నిర్వహించే వాళ్లపై-165, కోడి కత్తులు కట్టేవాళ్లు ఏడుగురు, నిర్వాహకులు ఏడుగురు, స్థలదారులు ముగ్గురు, పాత ఎలక్షన్ కేసులో 25 మందిని బైండోవర్ చేశామని వివరించారు.

హత్యకేసు నిందితుడికి జీవితఖైదు

పెదవేగి, జనవరి 8: మహిళను పాశవికంగా హత్యచేసిన నిందితుడికి జీవితఖైదు శిక్ష విధిస్తూ ఏలూరు జిల్లా అదనపు జడ్జి రామ్‌గోపాల్ తీర్పు ఇచ్చారు. ఎస్ఐ ఎం.లక్ష్మణ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. 2020 జూలై 7న మండలంలోని ముండూరు సమీపంలో పోలవరం కుడికాలువ గట్టుపై తుప్పల్లో సుమారు 30 ఏళ్ళ మహిళ మృతదేహం మెడకు చున్నీతో బిగించి ఉంది. ముండూరు వీఆర్వో శివకావి వెంకట అప్పారావు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్ఐ వెంకట నాగరాజు కేసు నమోదు చేశారు. అప్పటి ఏలూరు రూరల్ ఇన్‌స్పెక్టర్ అనసూరి శ్రీనివాసరావు దర్యాప్తు చేసి దెందులూరు మండలం గాలాయగూడెం శివారు నాగులదేవునిపాడుకు చెందిన గుబ్బల సందీప్‌ను నిందితుడిగా గుర్తించి, అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మహిళ మృతికి సందీప్ కారకుడిగా నిర్ధారణ కావడంతో జడ్జి రామ్‌గోపాల్ పైవిధంగా తీర్పు ఇచ్చారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరఫున పీపీ కె.లక్ష్మణ్‌నాయక్ వాదనలు వినిపించారు. పెదవేగి సీఐ కొండవీటి శ్రీనివాసకుమార్, ఎస్ఐ ఎం.లక్ష్మణ్, హెడ్‌కానిస్టేబుల్ ఎం.వాసు సహకరించారు.

దారి దోపిడీ కేసులో ఇద్దరి అరెస్ట్

» ఉత్తర్‌ప్రదేశ్ నుంచి వలస కూలీలుగా వచ్చి నేరాలకు పాల్పడుతున్న వైనం

ఏలూరు క్రైం, జనవరి 8 : ఉత్తర్‌ప్రదేశ్ నుంచి వలస కూలీలుగా వచ్చి నేరాలకు పాల్పడుతున్న ఒక ముఠాలోని ఇద్దరు సభ్యులను ఏలూరు వన్ టౌన్ సీఐ ఎస్. రాజశేఖర్ ఆధ్వర్యంలో అరెస్టు చేశామని డీఎస్పీ ఈ. శ్రీనివాసులు చెప్పారు. వన్ టౌన్ స్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ వివరాలు వెల్లడించారు. గత నెల 25వ తేదీ రాత్రి ఏలూరు వన్ టౌన్‌లో ఓ ఎలక్ట్రికల్ వ్యాపారి మోటారు సైకిల్‌పై ఇంటికి వస్తుండగా మార్గమధ్యంలో ఇద్దరు వ్యక్తులు అతడి తలపై కొట్టి మోటారు సైకిల్, నగదు బ్యాగ్ అపహరించుకుపోయారు. ఈమేరకు వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్పీ మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు డీఎస్పీ, వన్‌టౌన్ సీఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో బృందాలను ఏర్పాటు చేశారు. బృందం ఇన్‌చార్జ్ ఎస్. రాజశేఖర్, నిడమర్రు సీఐ కుమార్, వన్‌టౌన్ ఎస్ఐ ఎన్.లక్ష్మణ బాబు, క్రైమ్ పార్టీలో హెడ్ కానిస్టేబుల్ నాగరాజు, కానిస్టేబుల్ నాగరాజు, వన్‌టౌన్ కానిస్టేబుల్లు నాగార్జున, ఎం. ఆర్.వి. దుర్గారావు, సిహెచ్. లక్ష్మీనారాయణ, ఎండి రుహుల్ బృందం సభ్యులుగా ఉన్నారు. నగరంలో నిఘా ఏర్పాటు చేశారు. వన్‌టౌన్‌లోని డాక్టర్ మల్లయ్య ఆసుపత్రి రోడ్డులో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతుండడాన్ని గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన వారిగా గుర్తించారు. ఢిల్లీలోని ఆగ్రాకు చెందిన వారు ప్రస్తుతం ఉత్తర్ ప్రదేశ్‌లోని మధురలో ఉన్నట్టు గుర్తించారు. షాహిర్ అలియాస్ బిజేందర్ ఖాన్ (45), పూరణసింగ్ (54), ఉత్తర్‌ప్రదేశ్‌లోని పూరా గ్రామానికి చెందిన రవి (35) ఒక ముఠాగా ఏర్పడి నేరాలు చేస్తున్నట్టు నిర్ధారణకు వచ్చారు. వీరిలో రవి పరారీలో ఉండగా మిగిలిన ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. గతంలో ఏలూరుకు ఆయా ప్రాంతాల నుంచి వలస కూలీలుగా వచ్చిన వారి ద్వారా ఇక్కడ ఇళ్లను అద్దెకు తీసుకుని నేరాలకు పాల్పడుతున్నారు. వాల్వోర్ వర్స్ చేస్తామని చెప్తుంటున్నారు. ఏలూరు వన్‌టౌన్ లోకల్, రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక దారిదోపిడీ, వన్‌టౌన్ చెయిన్ స్నాచింగ్, ఏలూరు టూటౌన్ పరిధిలో మోటారు సైకిల్ అపహరణ మొత్తం ఏడు నేరాలకు పాల్పడినట్టు వారు అంగీకరించారు. వారిని అరెస్ట్ చేసి రెండు మోటారు సైకిళ్లు, రూ.10 వేల నగదు, 33 గ్రాముల బంగారు నక్లేస్ స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న రవి కోసం మరో బృందం గాలిస్తుందని డీఎస్పీ తెలిపారు. సమావేశంలో వన్‌టౌన్ సీఐ ఎస్. రాజశేఖర్, సిబ్బంది ఉన్నారు.


వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రీనివాసులు

పాస్‌పోర్టు లేక ఇరుక్కుపోయిన నైజీరియన్

భీమవరం క్రైం, జనవరి 8 : డ్రగ్స్ సరఫరా కేసులో జైలులో శిక్ష అనుభవించిన నైజీరియన్ దేశస్థుడికి పాస్‌పోర్టు లేకపోవడంతో సెబ్ (స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారుల) అష్టకష్టాలు పడుతున్నారు. సెబ్ స్టేషన్ సీఐ వివర్ల వివరాలు ఇలా ఉన్నాయి. 2022 జనవరి 27న డ్రగ్స్ సరఫరా చేస్తున్న కేసులో బెంగుళూరు నుంచి నైజీరియన్ దేశస్థుని భీమవరం తీసుకువచ్చారు. న్యాయస్థానంలో అతడిని హాజరు పరచగా శిక్ష విధించారు. దీంతో రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో ఉంచారు. ఇటీవల శిక్ష పూర్తి అయింది. అతడిని నైజీరియాకు పంపిద్దామంటే పాస్‌పోర్టు లేదు. సరైన పత్రాలు కూడా లేవు. నైజీరియా ఎంబసీకి సమాచారం ఇచ్చి హైదరాబాద్‌లోని ఫారిన్ రీజనల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఎఫ్ఆర్ఓ) ద్వారా తాత్కాలిక పాస్‌పోర్టుతో నైజీరియాకు పంపించి అతడి బంధువులకు అప్పగిస్తామని అధికారులు చెబుతున్నారు.

పాస్‌పోర్టు ఏమైంది?

2022లో పట్టుబడిన నైజీరియన్ వద్ద పాస్‌పోర్టు ఎందుకు లేదో అర్థం కావడం లేదు. ఇతర దేశస్థులు ఏదైనా కేసులో పట్టుబడితే అతడి పాస్‌పోర్టు, వీసా అధికారులు ముందుగా స్వాధీన పరచుకుంటారు. అతడి వద్ద ఎలాంటి పత్రాలు లేవని అధికారులు చెప్పడం గమనార్హం.

జగన్‌రెడ్డి పాలనలో రైతులకు ఇబ్బందులు : బొరగం


విలేకరులతో మాట్లాడుతున్న బొరగం

బుట్టాయగూడెం, జనవరి 8: జగన్‌రెడ్డి పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బొరగం శ్రీనివాసులు అన్నారు. బుట్టాయగూడెం క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా రెండు పంటలకు సాగు నీరు అందజేయడం లేదన్నారు. ఏటా జాబ్ కేలండర్ విడుదల చేసి ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన జగన్‌రెడ్డి ప్రభుత్వం యువతను మోసం చేసిందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ప్రజలు అభిప్రాయానికి వచ్చారని, టీడీపీ అధికారంలోకి రాగానే సూపర్ 6 పథకాలను అమలు చేసి సంక్షేమం, అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్ళడం జరుగుతుందన్నారు.

జగన్ రాష్ట్రాన్ని కూల్చేశాడు : దాసరి శేషు


మీడియాతో మాట్లాడుతున్న శేషు

జంగారెడ్డిగూడెం, జనవరి 8 : ప్రజావేదిక కూల్చివేతతో మొదలుపెట్టి జగన్మోహనరెడ్డి రాష్ట్రాన్ని కూల్చేశాడని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్రశేషు అన్నారు. సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ టీడీపీ పాలనలో రాష్ట్రానికి పరిశ్రమలు వస్తే జగన్ పాలనలో మాఫియా వచ్చిందనారు. వైసీపీ పాలనలో రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయిందన్నారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం జనసేన ప్రభుత్వం రావడం తథ్యం అన్నారు. చిట్టిబొయిన రామలింగేశ్వరరావు, కౌన్సిలర్ నంబురి రామచంద్ర రాజు మల్లిపూడి నవీన్, వీరంకి సత్యనారాయణ, గోవిందరాజు పాల్గొన్నారు.

జగన్ పాలనలో విధ్వంసం, అరాచకం : ఘంటా


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి

కామవరపుకోట, జనవరి 8 : జగన్ పాలనలో విధ్వంసం, అరాచకం తప్ప అభివృద్ధి లేదని మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ అన్నారు. పాతూరులో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతులను రోడ్డున పడేశారన్నారు. ధాన్యం కొనేవారు లేక రైతులు నష్టాల పాలవుతున్నారన్నారు. అంతా రివర్స్ పాలన చేశారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్ట్‌ను గోదారిలో కలిపేశారన్నారు. టీడీపీ నాయకులు కొయ్యగూర స్వామినాథం, వజీర్‌ఖాన్, పాకలపాటి రవి, రెబ్బా పరాత్పరరావు ఉన్నారు.

జగన్‌ను సాగనంపేందుకు ప్రజలు సిద్ధం

ఏలూరు కార్పొరేషన్, జనవరి 8 : రానున్న ఎన్నికల్లో జగన్‌ను ఇంటికి సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జనసేన జిల్లా అధికార ప్రతినిధి రెడ్డి అప్పల నాయుడు అన్నారు. పవరుపేటలోని జనసేన కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జగన్ పాలనలో ప్రజలు కష్టాలు, నష్టాలు ఎదుర్కొంటున్నారన్నారు. అంగన్‌వాడీలు గత 28 రోజులుగా సమ్మె చేస్తుంటే కనీసం వారి సమస్యలను పట్టించుకోకపోవడం మహిళలను విస్మరించినట్టేనన్నారు. ఏలూరు నగరాన్ని తిరోగమనంలో నడిపిస్తున్న పాలకులకు ప్రజలు బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. ఏలూరు నగరపాలక సంస్థకు కోట్లాది రూపాయల ఆదాయం వస్తున్నా రోడ్లు, డ్రెయిన్లు నిర్మించకపోవడం, పారిశుద్యాన్ని మెరుగుపర్చకపోవడంతో నగర ప్రజలు అసహనంతో ఉన్నారన్నారు. ఆయన వెంట నగిరెడ్డి కాశీనరేష్, సరిది రాజేష్, బొత్స మధు, శ్రావణగుప్త, వీరంకి పండు, తదితరులు ఉన్నారు.

జాబ్ కేలండర్ విడుదల చేయాలి


మాట్లాడుతున్న నాగేంద్రబాబు

ఏలూరు కలెక్టరేట్, జనవరి 8: వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏటా జాబ్ క్యాలెండర్ ఏమైందని, ఈ ఏడాది అయినా జాబ్ కేలండర్ విడుదల చేయాలని తెలుగుయువత చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షుడు నత్తా నాగేంద్రబాబు కోరారు. జాబ్ కేలండర్ విడుదల చేయాలంటూ సోమవారం డీఆర్వోను కలసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలంటూ కలెక్టరేట్ స్పందనలో వినతిపత్రాలు అందజేస్తున్నామన్నారు. 2019 ఎన్నికలకు ముందు జగన్ జాబ్‌క్యాలెండర్, మెగా డీఎస్సీ విడుదల చేస్తామని హామీ తక్షణమే నెరవేర్చాలని, లేకుంటే నిరుద్యోగులంతా కలిసి సీఎం జగన్మోహన్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు.

అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలి


సదస్సులో మాట్లాడుతున్న దిశ సీఐ

ఏలూరు క్రైం, జనవరి 8 : సోషల్ మీడియా, అపరిచితులతో తగిన జాగ్రత్తలు వహించాలని దిశ పోలీస్ స్టేషన్ సీఐ విశ్వం సూచించారు. ఆదివారపుపేట హైస్కూలులో సోమవారం విద్యార్థులకు దిశ యాప్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. విశ్వం మాట్లాడుతూ సోషల్ మీడియాలో అపరిచితులు పంపే మెసేజ్‌లు, వాట్సాప్ లింక్‌లు కాని ఓపెన్ చేయకూడదన్నారు. సైబర్ నేరగాళ్లు ఫోన్‌లో డేటా కొల్లగొడతారన్నారన్నారు. ఫోన్‌లో దిశ యాప్ ఉంటే పోలీస్ వెంట ఉన్నట్లేనన్నారు. ఆపద వచ్చినప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ 112, డయల్ 100కు ఫోన్ చేస్తే పది నిముషాల్లో పోలీసులు చేరుకుంటారన్నారు. దిశ పోలీస్ స్టేషన్ మహిళా ఎస్‌ఐ కాంతిప్రియ విద్యార్థినులకు పలు అంశాలపై అవగాహన కలిగించారు. హైస్కూలు ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాలుర వసతి గృహం వసతులపై పరిశీలన


వంటశాలను పరిశీలిస్తున్న రత్న ప్రసాద్

ఏలూరు క్రైం, జనవరి 8 : జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె రత్న ప్రసాద్ సోమవారం శనివారపుపేట ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. బాలురకు అందుతున్న ఆహార పదార్థాలను, వసతులను పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రత ఉండాలని, నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలను అందించాలని, విద్యా బోధనకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, వసతి గృహం సూపరింటెండెంట్ మురళీధర్‌ను ఆదేశించారు. అక్కడ సిబ్బంది నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

కౌలు రైతులకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలి

ఉంగుటూరు, జనవరి 8: జిల్లాలోని కౌలు రైతులకు వడ్డీలేని రుణాలు ఇవ్వాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కైకరం ప్రజా సంఘాల కార్యాలయంలో సోమవారం రైతు, కౌలు రైతు సంఘ సమావేశం నిర్వహించారు. బ్యాంకర్లు కౌలు రైతులకు రుణాలివ్వడం లేదన్నారు. సమావేశంలో గుత్తికొండ వెంకట కృష్ణారావు, కొర్ని అప్పారావు, రైతులు పాల్గొన్నారు.

అవినీతి నిర్మూలనపై అవగాహన కల్పించాలి

లింగపాలెం, జనవరి 8: అవినీతి నిరోధక వారోత్సవాల సందర్భంగా కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ ప్రతినిధులు సోమవారం ఏసీబీ ఇన్‌స్పెక్టర్ ఎన్‌వి.భాస్కరరావు, అధికారులను కలిశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి నిరోధక శాఖ అధికారుల ఫోన్ నెంబర్లు ప్రజలకు తెలిసేలా ఉంచాలన్నారు. కౌన్సిల్‌ఫర్ సిటీజన్ రైట్స్ ఉపాధ్యక్షుడు బత్తిన శ్రీనివాసరావు, జిల్లా ఇన్‌చార్జులు రాపాక మోహన్‌రావు, జలసూత్రం వెంకటరమణ, సీహెచ్.శ్రీలత, ఎన్.కుమార్, సభ్యులు పాల్గొన్నారు.

డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ శిక్షణ

భీమడోలు, జనవరి 8: నైపుణ్యాభివృద్ధి అనుసంధానంతో 2023-24 సంవత్సరానికి డొమిస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ల శిక్షణకు 30 మందికి మూడు నెలలు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ఆ శాఖ మేనేజర్ సుధాకర్ సోమవారం తెలిపారు. అభ్యర్థుల విద్యార్హత సర్టిఫికెట్లు, నకళ్లతో ఈనెల 13లోపు స్కిల్ హబ్ కోఆర్డినేటర్ సురేష్ బాబును సంప్రదించాలన్నారు. వివరాలు 8184887146 నెంబర్‌లో తెలుసుకోవచ్చన్నారు.

ఎస్‌ఐ ర్యాంకర్ విజయకుమార్‌కు సత్కారం


సన్మానం అందుకున్న విజయకుమార్

ద్వారకాతిరుమల, జనవరి 8: వ్యవసాయ కుటుంబంలో పుట్టి ఎస్‌ఐ ఎంపికలో రాష్ట్రంలోనే రెండో ర్యాంక్ సాధించిన విజయకుమార్ యువతకు ఆదర్శమని సీఆర్‌రెడ్డి పీజీ కళాశాల డైరెక్టర్ వీఆర్‌ఎస్.బాబు యలమర్తి అన్నారు. సూర్యచంద్రరావుపేటకు చెందిన గోనబోయిన విజయకుమార్ ఎస్‌ఐగా ర్యాంక్ సాధించడంతో ఆయనను సోమవారం ఘనంగా సత్కరించారు. రాజు, జి.రవీంద్రబాబు, తేర ప్రసాద్ మాస్టర్, ఎం.ఉపేంద్ర, టి.రాజేష్ పాల్గొన్నారు.


జంగారెడ్డిగూడెంలో అంగన్వాడీల శిబిరంలో టీడీపీ నేతలు



ఉంగుటూరులో మోకాళ్లపై నిలబడి నిరసన


జీలుగుమిల్లిలో నినాదాలు చేస్తున్న అంగన్వాడీలు


బుట్టాయగూడెంలో ఎర్ర చీరలతో ఒంటి కాలిపై నిరసన

సమ్మె ఉధృతం

ఎస్మా బెదిరింపుతో అంగన్వాడీల ఆగ్రహం

సమస్యలు పరిష్కరించాలని నినాదాలు

అంగన్వాడీల సమ్మెపై ప్రభుత్వం ఎస్మా ప్రయోగించడంతో ఆందోళన మరింత ఉధృతమైంది. సమస్యలు పరిష్కరించాలని కోరితే బెదిరిస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డిమాండ్లు నెరవేర్చేవరకు తగ్గేది లేదని స్పష్టం చేశారు. సమ్మె చేపట్టి 28 రోజులు కాగా పట్టు సడలకుండా వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు.

జంగారెడ్డిగూడెం, జనవరి 8: అంగన్‌వాడీ కార్మికులు సమస్యల పరిష్కారం కోరుతూ 28 రోజుల నుంచి సమ్మె కొనసాగిస్తున్నారు. సమస్యలను పరిష్కరించాల్సింది పోయి ఎస్మా ప్రయోగించడం దుర్మార్గమని టీడీపీ పట్టణ అధ్యక్షుడు రావూరి కృష్ణ ఖండించారు. ఆర్డీవో కార్యాలయం వద్ద సోమవారం అంగన్ వాడీల ఆందోళనకు టీడీపీ నేతలు సంఘీభావం తెలిపారు. టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యాంసుందర్ శేషు, బొబ్బర రాజ్‌పాల్ కుమార్, సాయల సత్యనారాయణ, తూటికుంట రాము, పరిమి సత్తిపండు, నంబూరి రామచంద్రరాజు, ఆకుమర్తి రామారావు, పగడం సౌభాగ్యవతి, రాజాన సత్యనారాయణ, గుళ్లపూడి శ్రీదేవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

- బుట్టాయగూడెం: అంగన్వాడీలు ఎర్రచీలు కట్టుకుని ఒంటికాలిపై నిలబడి నిరసన తెలిపారు. సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని కోరారు. ఎస్మాకు భయపడేది లేదని, సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. కృపామణి, రామమ్మ, నూర్జహాన్, శ్రీదేవి, మున్నీ, రామలక్ష్మీ, రామయ్యమ్మ పాల్గొన్నారు.

- చింతలపూడి: అంగన్‌వాడీల సమ్మె 28వ రోజుకు చేరుకుంది. ప్రభుత్వ తీరుకు నిరసనగా నల్ల చీరలు ధరించి, నల్ల బెలూన్లు చేతపట్టుకుని సమ్మె నిరసన శిబిరం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లారు. ధర్నా నిర్వహించి తహసీల్దార్ కృష్ణజ్యోతికి వినతిపత్రం అందచేశారు. ప్రాజెక్టు అధ్యక్షురాలు ఎన్.సరోజిని మాట్లాడుతూ అంగన్‌వాడీలపై ప్రయోగించిన ఎస్మా చట్టాన్ని ఉపసంహరించాలన్నారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకురాళ్ళు పద్మ, కవిత, అరుణ, శాంతిశ్రీ, హేమలత, నాగమణి, పలువురు పాల్గొన్నారు.

- జీలుగుమిల్లి: ఎస్మా ఉపసంహరించి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని మడిం నాగమణి డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా తహసీల్దారు కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. సంక్రాంతిలోపు సమస్యలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీహెచ్.కొండలరావు, ఎన్‌వి.అప్పారావు, ఉర్ల మణి, ఎస్తేరు, ఝాన్సీ, కృష్ణకుమారి, హైమా, పుష్పకుమారి, జయలక్ష్మి, గౌరి, రావమ్మ ఉన్నారు.


చింతలపూడిలో నల్ల బెలూన్లు, నల్ల చీరలతో నిరసన

- లింగపాలెం: అంగన్‌వాడీల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఎస్మాకు బెదిరేది లేదన్నారు. హామీలు అమలు చేసే వరకు సమ్మె విరమించేది లేదన్నారు. అంగన్‌వాడీ నాయకులు బీజేఎస్ కుమారి, వి.ఈశ్వరి, మండలంలోని పలువురు అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

- భీమడోలు: అంగన్‌వాడీల ఉద్యమంపై ఉక్కుపాదం మోపుతూ ఎస్మా చట్టాన్ని ప్రయోగించడాన్ని నిరసించారు. కార్మిక, ఉద్యోగ సంఘాలు, రాజకీయ పార్టీలు జైల్‌భరో కార్యక్రమానికి పిలుపునిచ్చాయని సీఐటీయూ నాయకుడు ఆర్.లింగరాజు తెలిపారు. ప్రభుత్వ బెదిరింపులకు భయపడేది లేదని యూనియన్ నేతలు స్వర్ణకుమారి, రాజామణి, చల్లామణి అన్నారు.

- ఉంగుటూరు: అంగన్వాడీల నిరవధిక సమ్మెలో భాగంగా మోకాళ్లపై నిలబడి నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. సీఐటీయూ, సీపీఎం, రైతు సంఘం నాయకులు మద్దతు తెలిపారు. ఆర్.లింగరాజు, అంగన్వాడీ జిల్లా యూనియన్ కార్యదర్శి బి.భారతి, కె.శ్రీనివాస్, గుత్తికొండ వెంకట కృష్ణారావు, తదితరులు మద్దతు పలికారు.

- టి.నరసాపురం: అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగం హేయమైన చర్య అని యూటీఎఫ్ మండల అధ్యక్షుడు జి.లక్ష్మణరావు అన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. యూటీఎఫ్ మండల శాఖ తరుపున ఆర్థిక సహాయం అందజేశారు. జీవో నెంబర్ 2 ఉపసంహరించాలని కోరుతూ తహసీల్దార్ జేవి సుబ్బారావుకు అంగన్వాడీలు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం సమ్మెను అణిచివేసే చర్యలకు పాల్పడితే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. కె.గంగరాజు, టి.రామాంజి, బి.వాసు, జి.రాజశేఖర్, కె.కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

- కుక్కునూరు: అంగన్వాడీలపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం సరైన పద్ధతి కాదని టీడీపీ, జనసేన మండల అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు, ములిశెట్టి యుగంధర్ అన్నారు. సీఐటీయూ మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్, కోటగిరి సత్యనారాయణ, యర్రంశెట్టి నాగేంద్రరావు, పిచ్చుక రాజు, అంగన్వాడీలు సుజాత, రమణ, కస్తూరి, పార్వతి పాల్గొన్నారు. ఎస్మా ఉపసంహరించి తమ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే తెల్లం బాలరాజుకు అంగన్వాడీలు వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యేకు సమస్యలు వివరించి సీఎం ఇచ్చిన హామీలు నెరవేర్చేలా చూడాలని కోరారు.


న్యాయంపల్లిలో ఇంటింటి ప్రచారంలో చింతమనేని


అంకాలంపాడులో నేతల ప్రచారం


ఏలూరులో టీడీపీ మేనిఫెస్టో వివరిస్తున్న చంటి

రాష్ట్రాన్ని నాశనం చేసిన జగన్

టీడీపీ నేతల ధ్వజం

పెదవేగి, జనవరి 8: ఒక్క ఛాన్స్ అంటూ వచ్చి ప్రజల నెత్తిన చేతులెట్టిన జగన్ రాష్ట్రాన్ని నాశనం చేశాడని మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. ఒక్క ఛాన్సుకే రాష్ట్రాన్ని ఇంతలా నాశనం చేసిన జగన్‌కు మరో ఛాన్స్ అనే మాటే లేదన్నారు. న్యాయంపల్లిలో సోమవారం నిర్వహించిన బాబు ష్యూరిటీ- భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో పార్టీ శ్రేణులతో కలిసి ప్రభాకర్ ఇంటింటికి తిరిగి టీడీపీ ఆరు పథకాలను ప్రజలకు వివరించారు. ఎన్నికల ముందు పాదయాత్రలో ఉత్తుత్తి హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ అభివృద్ధి ఆచూకీ లేకుండా చేశాడన్నారు. జగనాసుర పాలనలో ప్రజల భవిష్యత్ అంధకారమైందని ఆవేదన వ్యక్తంచేశారు. కొత్త పరిశ్రమల రావడం అటుంచి, ఉన్న పరిశ్రమలనే తరిమేసిన అసమర్థ ముఖ్యమంత్రి జగన్ అని ఆయన అన్నారు. రాష్ట్రం తిరిగి గాడిన పడాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని ప్రభాకర్ కోరారు. బొప్పన సుధాకర్, తాతా సత్యనారాయణ, దావులూరి శ్రీనివాసరావు, మాగంటి నారాయణ ప్రసాద్, మోతుకూరి నానీ, తాతా శ్రీరామ్మూర్తి, ఆడపా శ్రీను, నెక్కలపూడి సురేష్, దానం రమణ, కొమ్మిన నాగేశ్వరరావు, మల్లేశ్వరరావు, రామానుజం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

- ఏలూరు టూటౌన్: ఒక్కచాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి జగన్ వ్యవస్థలను సర్వనాశనం చేశాడని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బడేటి చంటి అన్నారు. 12వ డివిజన్‌లో ప్రజాసంకల్ప యాత్ర నిర్వహించారు. ఇంటింటికి తిరిగి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. టీడీపీ జనసేన కూటమి త్వరలోనే అధికారంలోకి వస్తుందన్నారు. ఎమ్మెల్యే ఆళ్ళ నాని ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రజలను మభ్యపెట్టేందుకు హడావుడిగా శంకుస్థాపన చేస్తున్నార్నారు. టిడ్కో గృహాల లబ్దిదారులకు రుణాలు చెల్లించాలని బ్యాంకు నోటీసులు వస్తున్నాయని, ఇంత వరకు ఇళ్లే కేటాయించలేదన్నారు. రత్నం, అరుణకుమారి, గణేష్, జవీదు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

- కామవరపుకోట: అంకాలంపాడులో గోరిక వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. సూపర్-6 పథకాల బ్రోచర్లను చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌ల సంతకాలతో కూడిన పత్రాలను పంపిణీ చేశారు. టీడీపీ అధికారంలోకి వస్తే జరిగే ప్రయోజనాలను వివరించారు. గరిమెళ్ల దివాకర్, గొల్లిన సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.



నల్ల దుస్తులు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్న మున్సిపల్ కార్మికులు

నల్ల దుస్తులతో మున్సిపల్ కార్మికుల నిరసన

జంగారెడ్డిగూడెం, జనవరి 8: సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం సాగిస్తామని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కె.వి ప్నేష్ అన్నారు. మున్సిపల్ కార్మికుల సమ్మె సోమవారంతో ఆరో రోజుకు చేరుకుంది. మున్సిపల్ కార్యాలయం వద్ద దీక్ష శిబిరంలో సోమవారం నల్ల చొక్కాలు ధరించి నిరసన తెలిపారు. విఘ్నేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ము న్సిపల్ కార్మికుల ఎరియర్స్‌ను విడుదల చేయాలని, జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. యూనియన్ పట్టణ గౌరవ అధ్యక్షుడు జేవీ రమణరాజు, కొత్తూరి నాగేశ్వరరావు, కార్యదర్శి బొక్క శ్రీను, రేలంగి నాగ రాజు, పొడుదోలు రమణ, దోసురి శ్రీను, దూలపల్లి రాంబాబు, పొడపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

ఏలూరు కార్పొరేషన్, జనవరి 8: రామచంద్రరావుపేట వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద శ్రీవారి త్రిసప్తాహ బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. వేకువజామునే స్వామివారి సన్నిధిలో ధనుర్మాసోత్సవం సందర్భంగా విశేష పూజలు చేశారు. శ్రీవారి నిత్య కల్యాణ మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ తోలేటి శ్రీనివాస్, ఈవో నాగం సన్యాసిరావు, ధర్మకర్తలు భక్తులకు తగు ఏర్పాట్లు చేశారు.

రేపు యువతకు వక్తృత్వ పోటీలు

ఏలూరు టూటౌన్, జనవరి 8: నగరపాలక సంస్థ కార్యాలయంలో ఈ నెల 10న యువతీ, యువకులకు వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ వెంకటకృష్ణ తెలిపారు. ఈ నెల 19న విజయవాడలో స్వరాజ్య మైదానంలో 125అడుగుల ఎత్తైన బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్నారని కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తి గల విద్యార్థులు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. 8, 9. 10 తరగతి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఉంటాయన్నారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

ఏలూరు రూరల్, జనవరి 8: నగరంలోని 8,9,10,22 డివిజన్‌ల పరిధిలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ఆళ్ళనాని సోమవారం ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేశారు. నగరాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. నగర మేయర్ షేక్ నూర్జహాన్, ఈడా ఛైర్మన్ బొద్దాని శ్రీనివాస్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోణంగి శ్మశాన స్థలం కబ్జాపై చర్యలు తీసుకోవాలి

ఏలూరు రూరల్, జనవరి 8: స్థానిక 14వ డివిజన్ పరిధిలోని పోణంగిలో 2.74 ఎకరాల శ్మశాన వాటిక స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఏఎంసీ వైస్ ఛైర్మన్ కంచన రామకృష్ణ సోమవారం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జి.వి.వి సత్యనారాయణను కలసి ఫిర్యాదు చేశారు. శ్మశాన వాటికకు గోడ నిర్మించి కబ్జా కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

సంక్షేమ పథకాలు అర్హులకు అందాలి

లింగపాలెం, జనవరి 8: యడవల్లి, కలరాయనగూడెం గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం సోమవారం నిర్వహించారు. పలువురు అధికారులతో పాటు బీజేపీ నాయకులు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. ఉచిత గ్యాస్, ఉచిత గృహపథకం వివరాలు తెలిపారు. ఎంపీడీవో ఆశీర్వాదం, ఆర్‌ఎస్‌ఎస్ చక్రధర్‌రావు, కుర్రా వెంకట సుబ్రహ్మణ్యేశ్వర వరప్రసాద్, ఏవో కోటగిరి మురళీకృష్ణ, హౌసింగ్ ఏఈ వెంకటేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందజేయడమే లక్ష్యం

కుక్కునూరు, జనవరి 7: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. కుక్కునూరులో పలువురు లబ్ధిదారులకు సోమవారం పింఛన్లు అందజేశారు. నియోజకవర్గ ఇన్‌చార్జి తెల్లం రాజ్యలక్ష్మి, సర్పంచ్ రావు మీనా వినోద్, ఎంపీపీ చేబ్రోలు గీతావాణి, జడ్పీటీసీ కుంజా నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీలు తాండ్ర రాజేష్, గాడిద రామచంద్రం, మాదిరాజు వెంకన్నబాబు, ఆవుల బాల కృష్ణారెడ్డి, కోటగిరి నళిని, రావు వినోద్, పరవ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేకాట, కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

లింగపాలెం, జనవరి 8: కోడిపందేలు, పేకాట నిర్వహించిన, ఆడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై పి.చెన్నారావు హెచ్చరించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కోడిపందేలు, జూదం నిర్వహించకుండా చర్యలు చేపట్టినట్లు సోమవారం ఆయన తెలిపారు. మండలంలో ఇప్పటికే వంద మంది పాత నేరస్థులను బైండోవర్ చేశామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజలు సహకరించాలన్నారు. ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని, లేదా 100నెంబర్‌కు డయల్‌చేసి చెప్పాలన్నారు.

- పెదపాడు: కోడిపందేలు, పేకాట నేరమని, చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై చల్లా కృష్ణ హెచ్చరించారు. తోటగూడెంలో కోడిపందేలు, పేకాట నివారణకు తీసుకుంటున్న చర్యలు, ప్రజల సహకారంపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

కోడిపందేలు, పేకాట శిబిరాలపై దాడి

పెదవేగి, జనవరి 8: మండలంలో పలు గ్రామాల్లో కోడిపందేలు, పేకాట శిబిరాలపై దాడులు నిర్వహించినట్లు ఎస్‌ఐ ఎం.లక్ష్మణ్ తెలిపారు. పెదకడిమి, పినకడిమి, విజయరాయి గ్రామాల్లో పేకాట శిబిరాలపై దాడులు నిర్వహించి 18మందిని అరెస్టు చేశారు. వారి నుంచి రూ.23,300 నగదు స్వాధీనం చేసుకున్నామని ఎస్‌ఐ చెప్పారు. కూచింపూడి, కవ్వగుంట గ్రామాల్లో కోడిపందేలపై దాడి చేసి, 9మందిని అదుపులోకి తీసుకుని రూ.3700 నగదు, 2 కోడిపుంజులను స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు.

మహిళతో అసభ్య ప్రవర్తన.. రెండేళ్ల జైలు శిక్ష

ఏలూరు క్రైం, జనవరి 8: మహిళతో అసభ్యకరంగా ప్రవర్తించిన నేరం రుజువు కావడంతో నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష, రూ.500 జరిమానా విధిస్తూ ఏలూరు ఐదో అదనపు జిల్లా జడ్జి, మహిళా కోర్టు న్యాయాధికారి జి రాజేశ్వరి సోమవారం తీర్పు చెప్పారు. కొవ్వూరు రూరల్ మండలం కుమారదేవంలో 2019 జులై 1న కంభాల సూరిబాబు తాపీ పని చేయడానికి వెళ్లి మహిళను బెదిరించి అసభ్యకరంగా ప్రవర్తించాడు. బాధితురాలి ఫిర్యాదుతో కొవ్వూరు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి అతడిని అరెస్టు చేశారు. ఏలూరు మహిళా కోర్టులో కేసు విచారణలో సూరిబాబుపై నేరం రుజువు కావడంతో జైలు శిక్ష, జరిమానా విధిస్తూ జడ్జి రాజేశ్వరి తీర్పు చెప్పారు.

నారాయణపురంలో ఆటో డ్రైవర్ల ర్యాలీ

ఉంగుటూరు, జనవరి 8: మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణంతో తమ పొట్ట కొట్టవద్దని నారాయణపురంలో ఆటోడ్రైవర్లు సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణపురం నుంచి చేబ్రోలు సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు.

బాల్య వివాహాల నిరోధక చట్టాలపై అవగాహన

పెదపాడు, జనవరి 8: మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా బాలల సంరక్షణ యూనిట్ ఆధ్వర్యంలో పాతముప్పర్రులో సోమవారం ఆడపిల్లలను రక్షిద్దాం - ఆడపిల్లలను చదివిద్దాం కార్యక్రమాన్ని నిర్వహించారు. బాల్య వివాహాల నిషేధ చట్టం, పలు చట్టాలపై డీసీపీవో సీహెచ్ సూర్యచక్రవేణి వివరించారు. బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు వివరించి బాల్య వివాహాలు చేయడానికి ఎవరైనా ప్రయత్నిస్తే సమాచారాన్ని వెంటనే అధికారులకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో రవిబాబు, ఎ.మహాలక్ష్మి, శిరీష, బన్ను, రాటాలు తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ సహకారంతో స్టడీ మెటీరియల్ పంపిణీ

పెదవేగి, జనవరి 8: విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం ఎంతో ఉపయోగకరమని ఎంఈవో సీహెచ్.బుధవాస్ అన్నారు. రామశింగవరంలోని జడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు యూటీఎఫ్ సహకారంతో సోమవారం స్టడీ మెటీరియల్ అందించారు. ఎంఈవో బుధవాస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులు పిల్లలకు అవసరమైన పుస్తకాలను కొనలేకపోతారని, వారికి ఇవి ఎంతగానో ఉపయోగకరం అన్నారు. పాఠశాల హెచ్‌ఎం టీవీ.పద్మావతి, ఉపాధ్యాయులు ఎం.లక్ష్మీనారాయణ, పరసా నాగార్జున, శ్రీనివాసరావు, మహేశ్వరి, రాజు, మురళి తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి పోటీలలో కైకరం విద్యార్థుల ప్రతిభ

ఉంగుటూరు, జనవరి 8: చెకుముకి జిల్లా స్థాయి పోటీల్లో కైకరం విద్యార్థులు తృతీయ స్థానం సాధించారు. విజేతలుగా నిలిచిన ఎస్.నందిని ప్రియ, వి.నాగసాయి పవన్‌కుమార్, కె.ఖ్యాతిని సోమవారం హెచ్‌ఎం గుళ్ళ ప్రసాదరావుఅభినందించారు. సైన్స్ ఉపాధ్యాయులు చేబ్రోలు శ్రీనివాస్, కునాతి జాన్, బి.సీతారాములు, తదితరులు పాల్గొన్నారు.

దళిత నాయకుడు బండి ఆశీర్వాదం మృతి



చింతలపూడి, జనవరి 8: చింతలపూడికి చెందిన దళిత నాయకుడు బండి ఆశీర్వాదం(92) మృతి చెందారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన సోమవారం మృతి చెందారు. ఆయనకు ముగ్గురు సంతానం. పెద్ద కుమారుడు లండన్‌లో శాస్త్రవేత్త, కుమార్తె కేరళ రాష్ట్రంలో ఇన్‌కంటాక్స్ కమిషనర్. చిన్న కొడుకు చంటి వద్దే ఉంటున్నారు. ఆశీర్వాదం సహకార శాఖలో రిజిస్ట్రార్‌గా రిటైర్ అయ్యారు. 35 ఏళ్లుగా ఈ ప్రాంతంలో దళితుల అభ్యున్నతికి, దళితుల రాజ్యాధికారం కోసం పనిచేశారు. ఆలిండియా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్‌ను ఏర్పాటు చేశారు. ఆయన మృతికి పలువురు దళిత నాయకులు, సంఘాలు సంతాపం వెలిబుచ్చాయి.


ఎం.నాగులపల్లి స్కూల్‌లో భోగి మంట కోలాహలం


లింగపాలెం మండలంలో హరిదాసుగా విద్యార్థి సందడి


పెదపాడు హైస్కూల్‌లో సంక్రాంతి సంబరం

సంక్రాంతి సంబరం

పాఠశాలల్లో విద్యార్థుల సందడి

ద్వారకాతిరుమల, జనవరి 8: పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు సందడి చేశారు. జిల్లాలోని పలు పాఠశాలల్లో ముగ్గులు, గొబ్బెమ్మలు, హరిదాసు వేషధారణలు, భోగి మంటలతో సంక్రాంతి ముందే వచ్చింది. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ఎం.నాగులపల్లి ఎంపీయూపీ పాఠశాలలో సోమవారం విద్యార్థులు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులకు ముగ్గులు, సాంప్రదాయ వేషధారణ, నృత్యపోటీలు నిర్వహించారు. భోగిమంటలు వేశారు. సెలవులు కావడంతో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించినట్లు హెచ్‌ఎం సీహెచ్.వి. రమణారావు తెలిపారు.

- పెదపాడు: సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పెదపాడు హైస్కూల్ హెచ్‌ఎం వెంకటేశ్వరరావు అన్నారు. హైస్కూల్‌లో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. గంగిరెద్దుల విన్యాసాలు, భోగి మంటలు, రంగు రంగుల ముగ్గులతో పాఠశాల సంక్రాంతి శోభను సంతరించుకుంది. ముగ్గుల పోటీలతో పాటు పలు పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతలను అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, పెద్దసంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

- లింగపాలెం: సంస్కృతి, సాంప్రదాయాలను మరిచిపోకూడదని ఎంఈవో రామారావు అన్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు హరిదాసు, కృష్ణుడు, గంగిరెద్దు వేషాలతో అలరించారు. ఎంఈవోలు రామారావు, రవీంద్ర, హెచ్‌ఎం వెంకటరత్నం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

- ఏలూరు కల్చరల్: శనివారపుపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. హెచ్‌ఎం ప్రకాష్, విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. భోగిమంట, రంగవల్లులు, కోలాటంతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. చేశారు. విద్యార్థులంతా సంప్రదాయ దుస్తులతో పాఠశాలకు హాజరు అయ్యారు. ముగ్గులువేస్తూ పాఠశాల ప్రాంగణాన్ని అందంగా అలంకరించారు. భోగిమంట వేసి సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. పండుగల విశిష్టత, సంప్రదాయాలు, సంస్కృతులు వివరించడం కోసమే ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించినట్లు హెచ్‌ఎం తెలిపారు.

- ఉంగుటూరు: ఉప్పాకపాడు ఫౌండేషన్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. బుడబుక్కల, సోది, రైతు వేషధారణ, రంగవల్లులతో పాటు సంప్రదాయ వస్త్ర ధారణ పోటీలు నిర్వహించారు. విజేతలకు ఉప సర్పంచ్ షేక్ మస్తాన్ బహుమతులు అందించారు. హెచ్‌ఎం నక్కా సుధాకర్, ఉపాధ్యాయుడు అల్లు శ్రీను పాల్గొన్నారు.



నూజివీడు చిన్నగాంధీబొమ్మ సెంటర్ వద్ద అంగన్వాడీల నిరసన



కైకలూరులో ఎస్మా అక్షర రూపంలో కూర్చుని అంగన్వాడీల నిరసన



కైకలూరులో ఎస్మా జీవోను దహనం చేస్తున్న అంగన్వాడీలు



ముదినేపల్లిలో అంగన్‌వాడీ కేంద్రాల ఉద్యోగుల ఐక్యతా ప్రదర్శన

ఎస్మాకు లొంగం

జీవో కాపీలు దహనం.. ర్యాలీలతో అంగన్వాడీల నిరసన

నూజివీడు, జనవరి 8: అంగన్‌వాడీల సమ్మె 28వ రోజుకు చేరింది. నూజివీడు పట్టణంలో ఎస్మాను వ్యతిరేకిస్తూ ర్యాలీ నిర్వహించి, స్థానిక చిన్న గాంధీబొమ్మ సెంటర్ వద్ద నిరసన తెలిపారు. అధ్యక్ష, కార్యదర్శులు ఆదిలక్ష్మీ, రాజకుమారి మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్లను పరిష్కరిం చాల్సిన ప్రభుత్వం తమపై కక్షపూరిత చర్యలకు పాల్పడటం సరికాదన్నారు. సీపీఎం నాయకులు ఏఆర్ హనుమాన్లు, జి.రాజు వీరికి మద్దతు తెలిపారు.

ఎస్మా ప్రయోగం దుర్మార్గం

అంగన్‌వాడీలపై ఎస్మా ప్రయోగించటం దుర్మార్గమని, వారి సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ, సీఐటీయూ జేఏసీ డిమాండ్ చేసింది. నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీల దీక్షా శిబిరాన్ని జేఏసీ సోమవారం సందర్శించి మద్దతు తెలిపింది. ఏఐటీయూసీ ఏలూరు జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి చాట్ల పుల్లారావు, సీఐటీయూ కార్యదర్శి జి.రాజు మాట్లాడుతూ కార్మిక సంఘాలతో చర్చలు జరపకుండా ప్రభుత్వం ఎస్మాను ప్రయోగించి సమ్మె అణచివేతకు యత్నించటం దుర్మార్గమన్నారు. అంగన్‌వాడీ యూనియన్ నాయకులు రొంపిచర్ల క్రిస్టియానమ్మ, విజయదుర్గ, బుజ్జి, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాన్ని ఆపాలని యత్నిస్తే సహించం..

కైకలూరు: ఎస్మాను ప్రయోగించి ఉద్యమాన్ని ఆపేందుకు ప్రభుత్వం యత్నిస్తే సహించేది లేదని అంగన్వాడీలు హెచ్చరించారు. సోమవారం కైకలూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద దీక్షల్లో ఎస్మా జీవోను దహనం చేశారు. ఎస్మా అక్షర రూపంలో కూర్చుని నిరసన తెలిపారు. అంగన్వాడీ యూనియన్ అధ్యక్షురాలు పి. సుజాత, మీనాకుమారి, గంగాదేవి, ఝాన్సీ, ఉషా, రమణ తదితరులు పాల్గొన్నారు.

ముదినేపల్లి: ఎస్మా చట్టం ప్రయోగించినా తాము భయపడమని, సమ్మెను కొనసాగిస్తామని అంగన్‌వాడీలు స్పష్టం చేశారు. నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం అంగన్వాడీలు దీక్షా శిబిరం వద్ద ఐక్యతా ప్రదర్శన నిర్వహించారు. యూనియన్ నాయకులు సొంగా మణి, బండి పద్మ, సూరపనేని అరుణ కుమారి, రిబ్ పా పాల్గొన్నారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టిపాటి రమేష్ తదితరులు సమ్మె పట్ల ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు.

అంగన్‌వాడీలకు యూటీఎఫ్ మద్దతు



కలిదిండి: కలిదిండిలో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెకు సోమవారం యూటీఎఫ్ నాయకులు సాగర్, ఉమామహేశ్వరరావు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ నేతలు అబిదా బేగం, రమాదేవి, నిర్మల, విజయలక్ష్మి, లావణ్య, కుమారి పాల్గొన్నారు.



భిక్షాటన చేస్తున్న మునిసిపల్ కార్మికులు

మునిసిపల్ కార్మికుల భిక్షాటన

నూజివీడు, జనవరి 8: మునిసిపల్ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె సోమవారానికి 13వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సోమవారం కార్మికులు పట్టణంలో భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. సీఐటీయూ ప్రధాన కార్యదర్శి జి.రాజు, మున్సిపల్ యూనియన్ నాయకులు జయలక్ష్మి, గోవింద్, పద్మ తదితరులు నాయకత్వం వహించారు.



14వ రోజుకు న్యాయవాదుల దీక్షలు

నూజివీడు టౌన్, జనవరి 8: ఏపీ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దుచేయాలని కోరుతూ నూజివీడు బార్ అసోసియేషన్ చేపట్టిన దీక్షలు సోమవారం నాటికి 14వ రోజుకు చేరాయి. న్యాయవాదులు మడుపల్లి మధు రవిశంకర్, సయ్యద్ ఫరూక్, కటారు కరుణాకర్, బూరుగు దేవదానం సోమవారం దీక్ష చేపట్టారు. ఈ చట్టం వల్ల ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉన్నందున ప్రభుత్వం వెంటనే దీనిని రద్దుచేయాలని డిమాండ్ చేశారు. రద్దు చేసే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు.



రేషన్ బియ్యం నిల్వలను పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

విజిలెన్స్ దాడులు

కోళ్లఫారంలో నిల్వచేసిన రేషన్ బియ్యం స్వాధీనం

ముసునూరు, జనవరి 8: సూరేపల్లిలోని కోళ్ళ ఫారంలో రేషన్ బియ్యం అక్రమ నిల్వలపై ఆదివారం రాత్రి విజిలెన్స్ అధికారులు దాడులు చేశారు. విజిలెన్స్ ఎస్సై రంజిత్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడుల్లో వెయ్యి కేజీల రేషన్‌బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు నూజివీడు పౌర సరఫరాల డిప్యూటీ తహసీల్దార్ జి.వెంకటేశ్వరరావు తెలిపారు. సూరేపల్లికి చెందిన కోళ్ళఫారం యజమానులు నరదల మల్లయ్య, నరదల నాగేశ్వరరావుతో పాటు రేషన్ బియ్యాన్ని సరఫరా చేసిన చాట్రాయి గ్రామానికి చెందిన గోపి అనే వ్యక్తిపై కూడా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యాన్ని స్థానిక డీలర్ వద్ద భద్రపరిచామని వెంకటేశ్వరరావు తెలిపారు. గోపి అనే వ్యక్తి రేషన్ బియ్యాన్ని కొనుగోలుచేసి కోళ్ళఫారాలను సప్లై చేస్తున్నాడని అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు విజిలెన్స్ ఎస్సై తెలిపారు.

సెటిల్మెంట్లకు అడ్డాగా ఎమ్మెల్యే కార్యాలయం

జనసేన ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి మరీదు

నూజివీడు టౌన్, జనవరి 8: నూజివీడు నియోజకవర్గంలో సాక్షాత్తు ఎమ్మెల్యే కార్యాలయం సెటిల్‌మెంట్‌లకు అడ్డాగా మారి కడప సంస్కృతిని నూజివీడులోకి తీసుకు రావడం ఆందోళన కలిగిస్తోందని జనసేన ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి మరీదు శివరామకృష్ణ అన్నారు. సోమవారం నూజివీడులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత పురపాలక ఎన్నికల్లో కూడా ప్రతిపక్షపార్టీల తరపున కౌన్సిలర్లుగా పోటీచేసే వారిని బెదిరించి పోటీనుంచి తప్పించిన విషయాన్ని నూజివీడు ప్రజలు మర్చిపోకముందే ఎమ్మెల్యే కార్యాలయంలోనే వారి కార్యకర్తల మధ్యే వివాదం చెలరేగి కత్తిపోట్లకు దారితీయటం ఆందోళన కలిగించే అంశమన్నారు. కత్తులతో దాడులకు దిగిన వ్యక్తులను పోలీసులు తక్షణమే అరెస్ట్‌చేసి శాంతిభద్రతలను కాపాడాలని ఆయన కోరారు. కత్తిపోట్ల ఘటన అనంతరం ప్రత్యర్థి వర్గానికి చెందిన ప్రింటింగ్ ప్రెస్‌ను ధ్వంసం చేయటం వంటి సంఘటనలు జరిగినా పోలీసులు అధికారపార్టీ ఒత్తిడికి లొంగి నిందితులను కాపాడటానికి ప్రయత్నిస్తుండటం సరికాదన్నారు.



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న కామినేని

జగన్ ప్రభుత్వాన్ని సాగనంపాలి : కామినేని

కైకలూరు, జనవరి 8: ప్రజలు స్వేచ్ఛగా బతకాలంటే జగన్ ప్రభుత్వాన్ని సాగనంపాలని మాజీ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం గోపవరంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కైకలూరులో రౌడీల సంస్కృతి లేదని అయితే వైసీపీ కొంత మందిని రౌడీలుగా తయారుచేసి సొంత పార్టీ నేతలపైన, ఇతరులపైన దాడులు చేయిస్తున్నదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి ఈ ప్రభుత్వంలో ఒక్కశాతం కూడా లేదన్నారు. గోపవరం ఎస్సీ ఏరియాలో 80 శాతం సిమెంటు రోడ్లు వేసిన ఘనత తనదేనన్నారు. గత ప్రభుత్వ హయాంలో 35 ట్రాన్స్‌ఫార్మర్లను ప్రజలకు ఉచితంగా అందజేశామని ప్రస్తుతం జగన్ ప్రభుత్వంలో ఒక్క ట్రాన్స్‌ఫార్మర్‌కు రూ.7 లక్షలు కట్టించుకుంటున్నారన్నారు. గోపవరం గ్రామం మీదుగా 165వ జాతీయ రహదారి బైపాస్ రోడ్డును ఏర్పాటు చేసింది కూడా గత ప్రభుత్వమేనన్నారు. ప్రజల ఆస్తులకు జగన్ ప్రభుత్వంలో రక్షణ లేదని, భూ వివాదాలు తలెత్తితే కోర్టులను ఆశ్రయించకుండా అధికారులకు ఆ బాధ్యతలను అప్పగిస్తున్నారన్నారు. అధికారులకు అప్పగిస్తే ఆ వివాదం తలెత్తిన సమయంలో ఆయా ప్రజాప్రతినిధుల ఒత్తిడిల మేరకు పేదలకు అన్యాయం జరుగుతుందని దీనిని అందరూ గ్రహించి జగన్ ప్రభుత్వాన్ని సాగనంపాలన్నారు. టీడీపీ గ్రామ అధ్యక్షుడు మాగంటి సురేష్, ఏఎంసీ మాజీ చైర్మన్ రాజేశ్వరి, టీడీపీ నాయకులు ఆలూరి నాని, పెన్మెత్స దుర్గరాజు, దండే ఏసుపాదం, కంచర్ల రామకృష్ణ, తేరా రమేష్‌బాబు, జనసేన నాయకుడు కొల్లివర ప్రసాద్, కైకలూరు పట్టణ అధ్యక్షుడు ఎండీ జానీ తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థుల్ని మార్చినా ఫలితం ఉండదు

మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన



నూజివీడు, జనవరి 8: రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల్లో వైసీపీ అభ్యర్థులను మార్చినా ఫలితం ఉండదని, నూజివీడు టీడీపీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలను పట్టించుకోకుండా కేవలం తనపై ఉన్న కేసుల నుంచి తప్పించుకోవడానికే కేంద్ర ప్రభుత్వం వద్ద సాగిల పడి ఊడిగం చేశాడు తప్ప ప్రజలకు జగన్ ఎలాంటి మేలుచేయ లేదన్నారు. చంద్రబాబు పాలనలో పట్టిసీమ ద్వారా సాగునీరు అందించి, ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేయగా, జగన్ వచ్చి వాటి పేర్లు మార్చుకుని తన పథకాలుగా గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. పండుగలకు చంద్రన్న కానుకతో పాటు అన్న క్యాంటీన్‌ల ద్వారా పేదలకు రూ.5 లకే భోజనం అందించిన చరిత్ర చంద్రబాబుది కాగా వీటన్నింటిని రద్దు చేసిన ఘన చరిత్ర జగన్‌దని అన్నారు. ఈ ఐదేళ్ళ పాలనలో జగన్ నైజం గ్రహించిన ప్రజలు ఆయనకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. సంపూర్ణ మద్య నిషేధం విధించిన తర్వాతే ప్రజలను ఓటు అడుగుతానని చెప్పిన జగన్ ప్రజలకు ఇప్పుడే సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

కేంద్ర పథకాలపై అవగాహన ఉండాలి

కైకలూరు, జనవరి 8: మండలంలోని వరహాపట్నం, రాచపట్నం గ్రామాల్లో సోమవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్రను నిర్వహించారు. ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని కేంద్ర పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ వేంపాటి విష్ణురావు మాట్లాడుతూ కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈవోపీఆర్డీ రవిశంకర్, వరహాపట్నం సర్పంచ్ నాగమణి, వైద్యాధికారులు అనుపమ, అపర్ణ, పలు శాఖల అధికారులు, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు షేక్ బాషా, బీజేపీ నాయకులు బోయిన బాలాజీ, బొల్ల శ్యామలరావు, పార్టీ మండల అధ్యక్షులు కట్టా వీరరాఘవులు తదితరులు పాల్గొన్నారు.



ఎంఈవోకు వినతిపత్రం ఇస్తున్న పాఠశాలల కార్మికులు

18 నుంచి పాఠశాల కార్మికుల ఆందోళన

చాట్రాయి, జనవరి 8: తమకు కనీస వేతనాలు ఇవ్వాలని పాఠశాలల మధ్యాహ్న భోజన, పారిశుధ్య కార్మికులు సోమవారం ర్యాలీ నిర్వహించి ఎంఈవో బ్రహ్మచారికి వినతిపత్రం అందజేశారు. సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి దుర్గం పుల్లారావు మాట్లాడుతూ జగన్ అధికారంలోకి వచ్చాక కేవలం వెయ్యి రూపాయలు గౌరవ వేతనం పెంచారని, కానీ పెరిగిన ధరలతో జీవనం కష్టంగా మారిందన్నారు. జగనన్న గోరుముద్ద పేరుతో రోజుకో రకం మెనూ వండి పెట్టటం వలన ప్రభుత్వం ఇచ్చే మెనూ చార్జీలు సరిపోక అప్పులపాలు అవుతున్నారన్నారు. వీరి కనీస వేతనం రూ 26 వేలు వెంటనే ప్రకటించకపోతే ఈ నెల 18వ తేదీ నుంచి సమ్మె చేస్తారని హెచ్చరించారు. నాయకులు ఆనందరావు, రాంబాబు, కుమారి, పుల్లమ్మ, బాజీ తదితరులు పాల్గొన్నారు.

జైలులో కార్యకర్తలకు కేశినేని పరామర్శ

నూజివీడు, జనవరి 8: నూజివీడు సబ్ జైల్లో రిమాండ్‌లో ఉన్న తమ అనుచరులను సోమవారం విజయవాడ ఎంపీ కేశినేని నాని, తిరువూరు టీడీపీ ఇన్‌చార్జ్ సేవల దేవదత్‌లు పరామర్శించారు. ఇటీవల తిరువూరులో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీలోని రెండు గ్రూప్‌ల మధ్య ఘర్షణ జరిగిన సందర్భంగా జరిగిన గొడవలో ఇరువర్గాలకు చెందిన కార్యకర్తలను పోలీసులు అరెస్ట్‌చేసి నూజివీడు సబ్‌జైల్లో రిమాండ్‌లో ఉంచారు. ఈ సందర్భంగా నేడు జైల్లో ఉన్న తమ కార్యకర్తలను పరామర్శించటానికి వచ్చామని ఎంపీ కేశినేని నాని, దేవదత్ విలేఖర్లకు తెలిపారు.

నేడు గోపవరం-1లో సురక్ష శిబిరం

ముసునూరు, జనవరి 8:మండలంలోని గోపవరం సచివాలయం -1 పరిధిలో ఆరోగ్య సురక్ష -2 శిబిరం నిర్వహిస్తామని ఎంపీడీవో జి.రాణి తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి ఈ క్యాంప్ ప్రారంభమవుతుందని గ్రామస్థులు తమ ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకునేందుకు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

రేపు మండల స్థాయి ఆడుదాం ఆంధ్రా

ముసునూరు, జనవరి 8: ముసునూరు జడ్పీ పాఠశాలలో ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి ఆటల పోటీలను బుధవారం నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తామని ఎంపీడీవో జి.రాణి తెలిపారు. గ్రామస్థాయిలో జరిగిన వివిధ ఆటల పోటీల్లో ప్రతిభ కనబర్చిన జట్లు మండలస్థాయి పోటీల్లో ఆడుతాయని తెలిపారు. షెడ్యూల్ ప్రకారం ఆటల పోటీల్లో పాల్గొనాలని ఎంపీడీవో కోరారు.

సంక్రాంతికి జూద క్రీడలు నిర్వహిస్తే చర్యలు

మండవల్లి, జనవరి 8: చావలిపాడులో సోమవారం మండవల్లి పోలీసులు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్సై సీహెచ్ రామచంద్రరావు పాల్గొని మాట్లాడుతూ సంక్రాంతిని పురస్కరించుకొని పేకాట, కోడిపందేలు, గుండాట తదితర జూద క్రీడలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సమస్యల పరిష్కారంలో వైసీపీ విఫలం



ఆవకూరులో టీడీపీ, జనసేన నాయకుల కరపత్రాల పంపిణీ

కలిదిండి, జనవరి 8 : ఆవకూరు, కొచ్చెర్ల గ్రామాల్లో సోమవారం టీడీపీ మండల అధ్యక్షుడు పోకల జోగిరాజు, క్లస్టర్ ఇన్‌చార్జ్ నరహరశెట్టి చంద్రకళాధరరావు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ, జనసేన పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి మేనిఫెస్టోలోని పథకాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించటంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే టీడీపీ ధ్యేయమని, సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ గెలుపుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలన్నారు. టీడీపీ నాయకులు పెన్మెత్స వెంకటేశ్వర రాజు, నున్న సుబ్రహ్మణ్యం, వీరాబత్తిన సుధ, తోట ఆంజనేయులు, జనసేన నాయకులు లీలా కనకదుర్గ, వలవల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మండవల్లి: మండవల్లిలో టీడీపీ, జనసేన నాయకులు సోమవారం బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడీపీ మండల అధ్యక్షుడు నారగాని నాగేశ్వరరావు, క్లస్టర్ కూనపురెడ్డి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో టీడీపీ-జనసేన ప్రభుత్వం ఏర్పడితే ప్రతి కుటుంబానికి వర్తించే పథకాల హామీ పత్రాలను పంపిణీ చేశారు. టీడీపీ నాయకులు పెన్మెత్స వెంకటేశ్వరరాజు, ముదినేపల్లి మాజీ ఎంపీపీ ముళ్లపూడి సత్యనారాయణ, వీరాబత్తిన సుధ, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు రాజు, కైకలూరు మండల తెలుగుమహిళా కార్యదర్శి శీలం కృష్ణవేణి, నియోజకవర్గ టీడీపీ బీసీ సెల్ కార్యదర్శి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. కానుకొల్లులో జరిగిన కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొడాలి వినోద్, కైకలూరు జడ్పీటీసీ మాజీ సభ్యులు బొమ్మనబోయిన విజయలక్ష్మి, పార్టీ మండవల్లి మండల అధ్యక్షుడు నారగాని నాగేశ్వరరావు, పళ్లెం ఏడుకొండలు ప్రజలకు కరపత్రాలు అందజేశారు.



స్టడీ మెటీరియల్‌తో ముదినేపల్లి హైస్కూల్ విద్యార్థులు

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ వితరణ

ముదినేపల్లి, జనవరి 8 : ముదినేపల్లి జడ్పీ హైస్కూల్‌లో టెన్త్ విద్యార్థులకు రిటైర్డ్ హెచ్‌ఎం యెర్నేని ప్రసాద్ స్మృత్యర్థం ఆయన కుటుంబీకులు స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. సోమవారం హైస్కూల్‌లో హెచ్‌ఎం విజయ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 109 మంది విద్యార్థులకు యూటీఎఫ్ రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను దాతల తరపున హైస్కూల్ టీచర్ గొట్టిపాటి రమేష్ అందజేశారు.

చిత్తపూరు జడ్పీ హైస్కూల్‌లో..



చాట్రాయి, జనవరి 8: చిత్తపూరు జడ్పీ హైస్కూల్‌లో టెన్త్ విద్యార్థులకు, కృష్ణా జడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక సహకారంతో అందజేసిన స్ఫూర్తి బుక్స్‌ను సోమవారం సర్పంచ్ తిరువీధి రమేష్ పంపిణీ చేశారు. ఎంపీటీసీ యల్లంకి సుజాత, ఎస్ఎంసీ చైర్మన్ శిరీష, హెచ్‌ఎం దామోదరరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేత



కైకలూరు, జనవరి 8: కైకలూరు మండలం గోపవరం గ్రామానికి చెందిన దాసరి లక్ష్మి అనారోగ్యంతో గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతోంది. పెంచిన పింఛన్ సొమ్మును రూ. 3 వేలను సర్పంచ్ వసంతకుమారి గుంటూరు వెళ్లి లబ్ధిదారుకు అందజేశారు. దీనిపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

ఆగిరిపల్లిలో..

ఆగిరిపల్లి, జనవరి 8: అవ్వా తాతలకు ఆసరాగా పింఛన్లు దోహదపడతాయని ఎమ్మెల్యే ప్రతాప్ పేర్కొన్నారు. ఆగిరిపల్లి జడ్పీ హైస్కూల్లో నూతనంగా మంజూరైన పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ప్రారంభించారు.



ఆధునిక హరిదాసు

కలిదిండి, జనవరి 7 : సంక్రాంతి సీజన్ కావటంతో ఆధునిక హరిదాసులు గ్రామాల్లో హల్ చల్ చేస్తున్నారు. మోటార్ బైక్‌పై స్పీకర్, అక్షయ పాత్రను అమర్చి వీధుల్లో సంచరిస్తున్నారు. కాలంతో పాటు హరిదాసులు కూడా మారుతున్నారని ప్రజలు ఆశ్చర్యపోతున్నారు.



త్రివిధలో చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు



చాట్రాయి మండలం పోలవరం స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు



విద్యార్థులకు భోగి పళ్ళు పోస్తున్న హెచ్‌ఎం బాబూరావు



విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు

సంక్రాంతి సంబరాలు

నూజివీడు, జనవరి 8: నూజివీడు పట్టణంలోని త్రివిధ పాఠశాలలో సోమవారం సంక్రాంతి సంబరాలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. రంగవల్లులు, బొమ్మల కొలువు, గాలిపటాలు, గంగిరెద్దుల ఆట, చిన్నారులకు భోగిపండ్లు పోయడంతో పాటు వివిధ నృత్యాలతో విద్యార్థులు సందడి చేశారు. సంక్రాంతి విశిష్టతపై ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.

ముసునూరు: సంక్రాంతి మన సంస్కృతి, సంప్రదాయాలకు నిదర్శనమని ప్రధానోపాధ్యాయుడు కొప్పుల బాబూరావు అన్నారు. సోమవారం ముసునూరు శిల్కనగర్ ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. భోగిమంటలు వేసి విద్యార్థులకు భోగి పళ్లు పోశారు. గాలిపటాలు తయారు చేయించి పిల్లలతో ఎగురవేయించారు. సంక్రాంతి విశిష్టతను ఆయన విద్యార్థులకు వివరించారు.

చాట్రాయి: తెలుగు వారి సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన పండుగలను అందరూ జరుపుకుని భావితరాలకు మార్గదర్శకం కావాలని పీఏసీఎస్ అధ్యక్షుడు చెలికాని బాబ్జీ అన్నారు. మండలంలోని పోలవరం కోనేరు రంగారావు కాలనీ పాఠశాలలో సోమవారం సంక్రాంతి సంబరాలు జరిపారు. విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు, చిన్నారులకు భోగి పండ్లు పోయటం, హరిదాసు సంకీర్తనలు, గంగిరెద్దుల ఆటలతో సంక్రాంతి శోభ ఉట్టిపడింది. విజేతలకు బహుమతులు అందించారు. హెచ్‌ఎం ఆర్. నాగేశ్వరరావు, ఎంఈవో బ్రహ్మచారి, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

కలిదిండి: పేట కలిదిండి ప్రాథమిక పాఠశాలలో సోమవారం సంక్రాంతి సంబరాలు జరిగాయి. విద్యార్థులు ముగ్గులు వేశారు. గాలిపటాలు ఎగురవేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఎంఈవో ప్రభాకర్ బాబు, పీఎంసీ చైర్మన్ రజని కుమారి, ప్రధానోపాధ్యాయుడు రాజమోహన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ముదినేపల్లి ఎస్ఎస్ఏ ఉద్యోగులకు ఆర్థిక సాయం పంపిణీ

ఎస్ఎస్ఏ ఉద్యోగులకు ఉపాధ్యాయుల వితరణ

ముదినేపల్లి, జనవరి 8 : సమ్మె చేస్తున్న సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ముదినేపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు అండగా నిలిచారు. సుమారు 130 మంది ఉపాధ్యాయులు తమ విరాళం రూ.90 వేలు ఎంఈవో-2 నరేష్ కుమార్ చేతులమీదుగా మండలంలోని 11 మంది ఎస్ఎస్ఏ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు అందజేశారు. భవిష్యత్‌లోను వీరికి అండగా నిలుస్తామని పెయ్యేరు ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం బేతాళ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు.

మండవల్లి: మండవల్లి ఎంఈవో కార్యాలయంలో ఎస్ఎస్ఏ ద్వారా ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఆఫీస్ సిబ్బంది, సీఆర్పీలకు మండల ఉపాధ్యాయులంతా చేయూతనిచ్చారు. రూ.53 వేలు సొమ్మును సోమవారం ఎంఈవో డి. రామారావు చేతుల మీదుగా వారికి అందజేశారు.



మండవల్లిలో ఎంఈఓకు సొమ్మును అందజేస్తున్న దృశ్యం

ఆరుగురు జూదరుల అరెస్టు

మండవల్లి, జనవరి 8: కొవ్వాడలంకలో పేకాడుతున్న ఆరుగురు జూదరులను మండవల్లి పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.2,200 స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై సీహెచ్ రామచంద్రరావు వారిపై కేసు నమోదు చేశారు.